RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 94 | శనివారం, మే 11, 2024 | పేజీలు : 4

## రేవంత్ సర్కార్‌ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదు...

హైదరాబాద్: కాంగ్రెస్ అంటే బిజెపి నేతలకు భయం పట్టుకుందని అందుకే తమపై పదేపదే ఆరోపణలు చేస్తున్నారని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ తమకు పోటీయే కాదంటూనే బిజెపి పదేపదే విమర్శిస్తోందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు టెంపోల్లో డబ్బులు తీసుకెళ్తున్నారని ప్రధాని స్థాయి వ్యక్తి అనడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదైతే చెబుతామో అది కచ్చితంగా చేసి చూపిస్తామని, అందుకే ఇచ్చిన హామీల మేరకు పథకాలు అమలు చేశామని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు.

## ఆర్టీసి బస్సులో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేడు(శుక్రవారం) ఆర్టీసి బస్సులో ప్రయాణించి, ప్రయాణికులకు తమ పార్టీ మేనిఫెస్టో తాలూకు వివిధ పథకాల గురించి వివరించారు. రాహుల్ గాంధీ అయితే యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, నారీ న్యాయ్, శ్రామిక్ న్యాయ్ వంటి పథకాల గురించి ప్రయాణికులతో ఇంటరాక్ట్ అయ్యారు వారు దిల్ సుఖ్ నగర్ లో బస్సెక్కారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంపై విజయం సాధించాక కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహాలక్ష్మి ఉచిత బస్సు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని గత ఏడాది డిసెంబర్ లో ఆరంభించారు.

## రైతుల ఆదాయం రెట్టింపు లేదు కానీ నల్లసాగు చట్టాలు తెచ్చారు: ఉత్తమ్




హైదరాబాద్: రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా నల్ల సాగు చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకరావడంతో కొన్ని నెలలపాటు రైతులు తీవ్రమైన ఆందోళన చేశాక ఆ చట్టాలను రద్దు చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే భర్తీ చేయలేదని, అగ్నివీర్ పథకం దేశ రక్షణకు ప్రమాదకరమని, ఆర్థిక విధానాల్లోనూ మోడీ ప్రభుత్వం పూర్తిగా 70 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం 40 శాతానికి పెరిగిందని, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, రైతులు ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు%8ా% కానీ అన్నదాతల ఇప్పుడు తీవ్రంగా నష్టపోతున్నారని దుయ్యబట్టారు. గతంలో ఏ ప్రధాని కూడా మోడీ అంతలా దిగజారి మాట్లాడలేదని, పదేళ్లలో ఏం చేశారో చెప్పటం లేదని, మళ్లీ గెలిస్తే ఏం చేస్తారో చెప్పటం లేదని ఉత్తమ్ ధ్వజమెత్తారు.

## ఆర్ఆర్ ట్యాక్స్ అంటే రేవంత్ రెడ్డి ఎందుకు స్పందిస్తున్నారు: మోడీ



**మహబూబ్‌నగర్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట లూటీ చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా బిఆర్ఎస్ దారిలోనే లూటీ చేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. కాళేశ్వరం విచారణకు కాంగ్రెస్ ముందుకు రావడం లేదని, కాంగ్రెస్ పార్టీ రాకుమారుడు ఎన్నికలు రాగానే విద్వేష విషం చిమ్ముతున్నారన్నారు. కాంగ్రెస్ రాకుమారుడి రాజగురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారని, శరీర రంగును బట్టి మనం ఆఫ్రికన్లు అని మాట్లాడుతున్నారన్నారు. జోగులాంబ తల్లి పాదాలకు నమస్కరిస్తున్నానని, పాలమూరు సోదర, సోదరీమణులకు ప్రధాని నరేంద్ర మోడీ హృదయ పూర్వక నమస్కారాలు తెలిపారు. నారాయణ పేట జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. మహబూబ్‌నగర్ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉందని, ఈ ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఇచ్చినప్పటికీ సద్వినియోగం కాలేదని, దీంతో పాలమూరు ప్రజలు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు పాలమూరు ప్రాంతాన్ని తమ స్వార్థానికి వాడుకున్నారని దుయ్యబట్టారు. మోడీ గ్యారంటీ అంటే అభివృద్ధి, దేశ భద్రత, విశ్వవేదికపై భారత గౌరవానికి గ్యారంటీ అని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్‌కు నిర్ధారించే ఎన్నికలు అని, గత పదేళ్లలో తెలంగాణకు రూ. లక్షల కోట్లు ఇచ్చామని, కేంద్రం ఇచ్చిన నిధులు అవినీతి ఎటిఎంలోకి వెళ్లాయని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. ఆర్ఆర్ ట్యాక్స్ విషయంలో తాను ఎవరి పేరు చెప్పలేదని, కానీ సిఎం రేవంత్ రెడ్డి స్పందించటం చూస్తే ఆర్ఆర్ ట్యాక్స్ ఎవరు వసూలు చేస్తున్నారో అర్థమవుతోందని చురకలంటించారు. సమాజంలో విషం నింపేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌కు హిందువులు, హిందువుల పండుగలు అంటే ఇష్టం లేదని, తాను గుడికి వెళ్తే కూడా దేశ వ్యతిరేకమైన పని అని విమర్శిస్తున్నారని, దేశంలో హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని నరేంద్ర మోడీ ధ్వజమెత్తారు. మతపరమైన రిజర్వేషన్లకు అంబేద్కర్ కూడా వ్యతిరేకమేనని, కులాల పేరిట, మతాల పేరిట దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని దుయ్యబట్టారు.

## బీజేపీ కార్పొరేట్లు, పెట్టుబడిదారుల పార్టీ..



సిద్దిపేట : బీజేపీ పెట్టుబడిదారుల పార్టీ, కార్పొరేట్ల పార్టీ తప్ప సామాన్య జనుల పార్టీ కానే కాదు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. బీజేపీ ఎజెండాలో ఏనాడూ పేదల అవస్థలు, మాటలు ఉండవు. రైతులు, చేనేత కార్మికులు, బడుగు, బలహీన వర్గాల బాధలు ఉండవు అని కేసీఆర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఒకనాడు ఇదే అంబేద్కర్ చౌరస్తా నుంచి ఉద్యమం కోసం కరీంనగర్ పోతుంటే గుండెల నిండా ధైర్యం ఇచ్చి పంపించిన గడ్డ ఈ సిద్దిపేట. సిద్దిపేట కన్న బిడ్డను కాబట్టి ఈ మట్టికి నా వందనం. ఈ ఎన్నికల్లో మూడు పార్టీలు మీ ముందు ఉన్నాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఉన్నాయి. బీజేపీ ఎంజెండాలో ఏనాడూ పేదల అవస్థలు, మాటలు ఉండవు. రైతులు, చేనేత, బడుగుల బహీన వర్గాల బాధలుండవు. పెట్టుబడుదారుల పార్టీ.. కార్పొరేట్ల పార్టీ తప్ప సామాన్య జనుల పార్టీ కానే కాదు బీజేపీ. ఈ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మోదీ విదేశాల నుంచి నల్లధంన తీసుకొచ్చి ఒక్కొక్కరికి రూ. 15 లక్షలు ఇస్తామని చెప్పారు. 15 లక్షలు వచ్చాయా..? బేటీ పడావో బేటి బచావో, అమృత్ కాల్, అచ్చేదిన్ వచ్చిందా..? ఏం రాలేదు అంత వట్టిదే గ్యాస్. బీజేపోళ్లు చెబుతున్నారు.. 400 సీట్లు వస్తాయి అంటున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు రూ. 400 అవుతది కాని నరేంద్ర మోదీకి 400 సీట్లు రావు. విద్వేషాలు నింపి, ప్రజల మధ్య పగలు పెంచి దేశాన్ని చీల్చే పనే చేస్తది బీజేపీ. రైతులు,

## మండిపడ్డ కేసీఆర్

పేద ప్రజలు, చేనేత కార్మికుల గురించి మంచి పని చేసే పార్టీ కాదు బీజేపీ అని కేసీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంటం చూపెట్టి గద్దెనెక్కింది. మహిళలకు రూ. 2500, రుణమాఫీ, రైతుబంధు రాలేదు. కరెంట్ లేదు. కరెంట్ కోతలు మళ్లీ మొదలయ్యాయి. రంగనాయక సాగర్ ఎండబెట్టారు. రైతుల పంటలు కూడా ఎండిపోయాయి. ఉచిత బస్సు ఫెయిల్ అయింది. సర్కార్ మాదిరి ఆ ఉచిత బస్సు పథకం తయారైంది. రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఆలోచించి ఓటేయాలి ఆగమాగం వేయొద్దు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు. అయితదని ఆశ కూడా లేదు. బీఆర్ఎస్ హయాంలో రూ. 30 వేల కోట్లు రెండు దఫాలుగా రుణమాఫీ చేశాం. డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తా అని రేవంత్ అన్నాడు.


కానీ జరగలేదు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 ఇస్తే ఒక్కపని కూడా జరగలేదు. బీజేపీతో కూడా ఏం జరగలేదు. అదే బీఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల ప్రజలను కులం, మతం అనే తేడా లేకుండా అందర్నీ ముందుకు తీసుకుపోయాం. అందర్నీ కాపాడినం. పేదలకు, వృద్ధులకు 2 వేల పెన్షన్ ఇచ్చాం. కాంగ్రెసోళ్ల నాలగు వేలు ఇస్తాం అన్నారు. రాలేదు వచ్చే అవకాశం కూడా లేదు అని కేసీఆర్ తెలిపారు.

## తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ప్రచారం రేపటితో ఖతం!



**హైదరాబాద్ :** తెలంగాణలో 17 స్థానాలకు లోక్ సభ ఎన్నికలు మే 13న జరుగనున్నాయి. అయితే ఎన్నికల ప్రచారం మటుకు శనివారంతో ముగియనున్నది. సాధారణంగా పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు ఉంటుంది. అయితే ఇటీవల టైమింగ్ కాస్త చేంజ్ అయింది. అయితే ప్రజల నాడి ఇప్పుడప్పుడే తెలియదు కదా ! ఇక తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలు ఇవే: ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, చేవెళ్ల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్(ఎస్సీ), నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబూబాబాద్(ఎస్టీ), ఖమ్మం.

## కేజ్రీకి జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్ అర్వింద్ కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు నుంచి పెద్ద ఉపశమనం లభించింది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వీలుగా జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం మంజూరు చేసింది. ఎక్సైజ్ విధానం కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ జూన్ 2న లొంగిపోయి, తిరిగి జైలుకు వెళ్లాలని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. జూన్ 5 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయవలసిందని కేజ్రీవాల్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ చేసిన అభ్యర్థనను బెంచ్ తిరస్కరించింది. ఏడు దశలుగా సాగుతున్న ఎన్నికలల్లో పోలింగ్‌కు జూన్ 1 చివరి రోజు. వోట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరుకు కారణాలు తరువాత వెల్లడిస్తామని బెంచ్ తెలిపింది. ఇంతకు ముందు అటువంటి విధానాలు అనుసరించలేదని అంటూ ఎన్నికల ప్రచారం కారణాలతో ఆప్ చీఫ్‌కు మధ్యంతర బెయిల్ మంజూరును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) తరఫున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వ్యతిరేకించారు.

## సిద్దిపేట ప్రజలు పులులు.. మీరు పట్టుబడితే లక్ష మెజార్టీ మీకు లెక్కనే కాదు : కేసీఆర్



సిద్దిపేట ప్రజలు ఎటువంటి పులులో తనకు తెలుసునని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. మీరు పట్టుబడితే.. జట్టుకడితే.. లక్ష మెజార్టీ మీకు లెక్కనే కాదని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర ఇవాళ సిద్దిపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడారు. వెంకట్రామిరెడ్డి గెలుపులోనే సిద్దిపేట జిల్లా గెలుపు ఉందని.. మెదక్ పార్లమెంటు గెలుపు ఉన్నదని స్పష్టం చేశారు. వెంకట్రామిరెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట ప్రజల గొప్ప స్వాగతం తన గుండెల నిండా సంతోషం కలిగించిందని కేసీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే సిద్దిపేట జిల్లా కావాలని అడిగానని తెలిపారు. అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత.. తాను ముఖ్యమంత్రి అయ్యాక సిద్దిపేటను జిల్లాగా చేసుకున్నామని గుర్తుచేశారు. జిల్లా చేసుకోవడమే కాకుండా సిద్దిపేటకు రైలు తెచ్చుకున్నామని.. నీళ్లు తెచ్చుకున్నామని చెప్పారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తానని అంటున్నదని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా తీసేస్తామంటే మరో యుద్ధానికి సిద్ధమా? అని పిలుపునిచ్చారు. ప్రజలకు పరిపాలన తీసుకురావాలని జిల్లాలను చేస్తే.. ఈ మూర? ముఖ్యమంత్రి, మూర? ప్రభుత్వం దాన్ని రద్దు చేస్తామని అంటున్నారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లాకు కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి ఎంతో సేవ చేశారని కేసీఆర్ గుర్తు చేశారు.


## సంపాదకీయం

# మళ్లీ ఈసీ క్రియాశీలకం ఎప్పుడు

దేశంలో సార్వత్రిక ఎన్నికల కోలాహలం జోరుగా సాగుతోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించడమనేది కత్తి మీద సాములాంటిదే. ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో కేంద్ర ఎన్నికల సంఘం పనితీరును పరిశీలిస్తే అందులో ఎన్నో మెరుపులు, కొన్ని నిరుత్సాహం కలిగించే నిర్ణయాలూ ఉన్నాయి. ఒకప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం భారత ప్రభుత్వంలో భాగమని చాలామంది అపోహపడేవారు. అందుకు తగ్గట్లుగానే ఎన్నికల సంఘం అధికారులు సైతం కేంద్రం మనసెరిగి ప్రవర్తించేవారు. కానీ, 1990 డిసెంబరు 12న ఆ పరిస్థితి మారిపోయింది. కారణం- ఆరోజు టి.ఎన్.శేషన్ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా బాధ్యతలు చేపట్టడమే! వచ్చీ రాగానే, భారత రాజ్యాంగం ఎన్నికల సంఘాన్ని ఒక స్వతంత్ర సంస్థగా పేర్కొన్న విషయాన్ని ఆయన దేశం ముందు పెట్టారు. అంతేకాదు.. అందుకు తగినట్లుగా ఎన్నికల సంఘం పనిచేసేలా క్రియాశీలంగా పనిచేశారు 1996 డిసెంబరు 11న తన పదవీకాలం ముగిసే దాకా శేషన్ మన రాజ్యాంగానికి, ఎన్నికల సంఘానికి ఉన్న సత్తా ఏమిటో దేశానికి చూపించారు. అప్పటి నుంచే దేశంలో ఎన్నికల సంఘం అనేది ఒక వ్యవస్థ ఒకటి ఉన్నదనే నమ్మకాన్ని దేశ ప్రజలకు కలిగింది. కానీ, నేటి సార్వత్రిక ఎన్నికల్లో నాయకుల వీరంగాలు, వాటిపై ఎన్నికల సంఘం చూసీచూడనట్లు పోవటాన్ని చూస్తుంటే.. ఎన్నికల సంఘం అసలు పనిచేస్తోందా అనే అనుమానాలూ వస్తున్నాయి. పార్లమెంటరీ విధానంలో ఎన్నికలు విడదీయలేని ముఖ్యమైన అంతర్భాగం. రాజకీయాలకు నిజమైన అధికారం ఇచ్చేది ఎన్నికలు మాత్రమే. అయితే ఆ ఎన్నికలు రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామిక స్ఫూర్తితో జరిగినప్పుడే ప్రజాస్వామ్యం మనుగడలో నిలవగలుగుతుంది. అలా జరగనప్పుడు ఆ ప్రజాస్వామ్యం నిజంగా ప్రమాదంలో పడినట్టే. మన దేశంలో తొలి రెండు దశాబ్దాల్లో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు దాదాపుగా లేవు. ఎన్నికలు ఎంతో స్వేచ్ఛగా జరిగిన ఎన్నికలమది. కాలం గడుస్తున్న కొద్దీ విలువల్లో క్షీణత మొదలైంది. దీంతోపాటే అవినీతి పెరిగిపోయింది. అప్పట్లో ప్రజాపోరాటాల ద్వారా నాయకులు చట్టసభల్లో ప్రవేశించేవారు. కాలక్రమంలో నేతలు నేరుగా పార్టీ కార్యాలయాల్లోంచి ప్రత్యక్షమవుతున్నారు. అప్పట్లో ముక్కుసూటిగా, నిజాయితీగా, నిస్వార్థంగా, ప్రజాసేవే ధ్యేయంగా నాయకులకు పార్టీలకతీతంగా జనం ఓట్లేసేవారు. నేడు అలాంటి వారి గురించిన చర్చ అనేదే ప్రస్తావనకు రావటం లేదు. చట్టసభలకు ఎన్నికైన ఎన్నికైన ప్రజాప్రతినిధుల్లో దాదాపు 30 శాతం మందిపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు ఏడీఆర్ అనే సంస్థ విడుదల చేసిన నివేదికలు చెబుతున్నాయి. మరి ఇన్నిరకాల అవలక్షణాల నుంచి మన ఎన్నికల సంఘాన్ని పనిచేయకుండా చేస్తున్న శక్తులేమిటనే చర్చ నేడు జరుగుతోంది. మార్చిలో ఎన్నికల కమిషన్ అధికారి అరుణ్ గోయల్ హఠాత్తుగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. రేపో మాపో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనగా సంభవించిన పరిణామం కావటంతో దేశవ్యాప్తంగా ఈ వార్తకు ప్రాధాన్యం లభించింది. దీనికి తోడు అంతకు మునుపే ఒక కమిషనర్ పదవీకాలం పూర్తి అయినందున పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే పదవిలో మిగిలారు. ఆ వెంటనే కేంద్ర మరో ఇద్దరు కమిషనర్లను నియమించింది. గతంలో ఎన్నికల కమిషనర్‌ను నియమించే కమిటీలో ప్రధాని, లోక్‌సభ విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండేవారు. కానీ, మోదీ ప్రభుత్వం ఈ కమిటీలో నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, ఆ స్థానంలో కేబినెట్ మంత్రిని నియమించేలా కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాన్ని సవాలు చేసేందుకు ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్), కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాగూర్ సుప్రీంకోర్టులో గతంలో దాఖలు చేసిన పిటిషన్ విచారణకు రాబోయే ఒక్కరోజు ముందు మోదీ ప్రభుత్వం ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించింది. ఎన్నికల సంఘాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకునేందుకు చేసిన ప్రయత్నంగా దీనిని విపక్షాలతో బాటు పలువురు సామాజిక వేత్తలు విమర్శించారు. ఇక ప్రస్తుత లోక్‌సభ ఎన్నిక ప్రచారంలో ప్రధాని మోదీ రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో ముస్లింలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. వెంటనే ఆయన మీద ఎన్నికల సంఘం వేటు వేయటం ఖాయమని పలువురు భావించారు. ఎన్నికల సంఘం తనను ఏమీ చేయలేదనుకున్నారేమో గానీ, ప్రధాని మర్నాడు ఉత్తర ప్రదేశ్‌లో అంతకంటే ఎక్కువ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 'ఇదేంటి' అంటూ దేశవ్యాప్తంగా దీనిపై గగ్గోలు పెట్టాకగానీ, ఎన్నికల సంఘం స్పందించలేదు. అసత్యాలను ప్రచారం చేసే వారిని సహించేదే లేదని, అలాంటి వ్యాఖ్యలను చూస్తూ ఊరుకోబోమనే మాటకే ఎన్నికల కమిషన్ ప్రధానాధానాధికారి రాజీవ్ కుమార్ పరిమితమయ్యారు. మనదేశంలో ఎవరు ఏ ఆహారం తినాలనేది ప్రజల వ్యక్తిగత నిర్ణయం. కానీ, ప్రధాని మోదీ 'చైత్ర నవరాత్రుల్లో మాంసం, చేపలు తింటున్నారు' అని ఎన్నికల ప్రచారం సందర్భంగా కొన్ని వర్గాల వారిని ఆక్షేపించారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

- ఆర్ గ్యారంటీలు తప్పక నెరవేరుస్తాం: మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి
- సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి





**శామీర్ పేట (గరుడ వార్త):** కాంగ్రెస్ పథకాలు నమ్మి మరీ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మేడ్చల్ మాజీ శాసనసభ్యుడు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా సీనియర్ నాయకులు అలియాబాద్ గ్రామం మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి తో పాటుగా అలియాబాద్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో భారీ ఎత్తున పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలోకి నూతనంగా చేరిన సభ్యులను పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ముద్దం రాఘవరెడ్డి. మాజీ వార్డ్ సభ్యుడు పోచంపల్లి శ్రీనివాస్ ఏళ్ళ నర్సింహా.కొంగ సాయిబాబు. శ్రీను. కూరాకుల వెంకటేష్. మేడి రాజు. గాదె బాలకృష్ణ. గాదె కృష్ణ. శ్రీను. చారీ తదితరులు పార్టీలోచేరారు.ఈ కార్యక్రమంలో అలియాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు టి యాదగిరి సీనియర్ నాయకులు మేడి మల్లేష్. జమాల్పూర్ ఈశ్వర్. టి రాము. కిట్టు రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమంటూ

# బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**శామీర్ పేట, (గరుడ వార్త) :** రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అంటూ బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రం శామీర్ పేటలో మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానని చెప్పిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే మన నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ వెంకట్ రెడ్డి, ఐలయ్య యాదవ్, భూమి రెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ, అంజిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మూడు చింతలపల్లి మండలం లో...**

మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కోరారు. మూడు చింతలపల్లి మండలం కేశపూర్ లో రాగిడి లక్ష్మారెడ్డి కోసం ఇంటింటి ప్రచారం. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరుగ్యారంటిలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ యే ఒక్క హామీ సక్రమంగా నెరవేర్చలేదని విమర్శించారు. రైతు లకు రైతు బంధు ఇవ్వలేదని, రైతు లకు పంటలకు బోనస్ రూ .500 ఇస్తామని ఇప్పటివరకు ఒక్కరికి ఇవ్వలేదన్నారు. మహిళకు రూ. 2500 ఇస్తానని ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మరెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు రాంబాబు, బూడిగే ప్రకాష్ గౌడ్, బూడిగే రాంబాబు, తోపు హరీష్ గౌడ్, రవి గౌడ్, గణేష్, పల్లపు మధు, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రతి గ్రామంలో...

# ఓటర్ చైతన్య ర్యాలీ





**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** మేడ్చల్ మల్కాజ్గిరిజిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము తేదీ 13 05.24 న జరిగే పార్లమెంటు ఎన్నికలలో నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగే విధంగా చేపడుతున్న ప్రక్రియలో స్వీప్ కార్యక్రమలాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని అన్నిగ్రామ పంచాయతీలలో 118 గ్రామ సమాఖ్యల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. జిల్లాలోని 3, 384 స్వయం సహాయక సంఘాల ద్వారా సుమారు పదివేల పైచిలుకు మహిళలు శుక్రవారం ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. గ్రామాలలో ఓటరు చైతన్య ర్యాలీ ల ద్వారా ఓటర్లను చైతన్య పరుస్తూ సమావేశాలు ఏర్పాటు చేసారు. గ్రామంలోని ఓటర్లు అందరూ నూటికి నూరు శాతం ఓటింగ్ జరగాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఓటర్లతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు . జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ మేడ్చల్ జిల్లాలో అత్యధిక ఓటింగ్ జరిగే విధంగా తగు చర్యలు కృషి చేస్తున్నారు. అన్ని గ్రామాలలో మహిళ సంఘ అధ్యక్ష కార్యదర్శులు అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు చైతన్య ర్యాలీలు నిర్వహించారు.

# సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



**శామీర్ పేట,(గరుడ వార్త) :** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు ధీమా ధీమా వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మూడు చింతలపల్లి మండలంలోని కేశవరంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితోనే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే కేవలం మూడు నెలల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈటల గెలుపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తల ముమ్మర ప్రచారం



**శామీర్‌పేట, (గరుడ వార్త):** ఈటల రాజేందర్ గెలుపే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలంతా బిజెపి వైపే చూస్తున్నారని చెప్పారు. మూడోసారి మోడీ ప్రధానిగా చేయడమే ప్రజలు చూస్తున్నారన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీజేపీ గాలి వీస్తోందని, ప్రజలంతా బీజేపీకి పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మినీ ఇండియాగా పిలవబడే అతి పెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ బరి నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుదర్శన్, మైసయ్య, పవన్ గౌడ్, శివ, కుమార్, రాజు, విష్ణు, శ్రీకాంత్, చందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం సుస్థిరంగా ఉండాలంటే బీజేపీతోనే సాధ్యం

- మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్



**సికింద్రాబాద్ మే :** దేశంలో మరోసారి నరేంద్రమోదీయే ప్రధాని అవుతారని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జేజేనగర్‌లోని మహాభోది ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన తమిళుల ఆత్మీయ సమావేశంలో అయన మాట్లాడారు. మోదీ హయాంలో దేశంలో మోడరన్ రైల్వే స్టేషన్లు నిర్మాణం, రైల్వే స్టేషన్లు విమానాశ్రయాల మాదిరిగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేశంలో పేదల కోసం 12 కోట్ల టాయిలెట్లు కట్టించారన్నారు. జీఎస్టీని అమలు చేసిన గొప్ప నాయకుడు మోదీ అని ఆయన కొనియాడారు. దేశంలో టెర్రరిజంను అణచివేసి శాంతి నెలకొల్పిన ఘనత బీజేపీ(ఃఏఖ) ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అంటే అభివృద్ధే కాదని, ప్రజల విశ్వాసాలను కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. దాదాపు ఐదు వందల ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రామ మందిరాన్ని నిర్మించారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని 5వ స్థానంలోకి తెచ్చిన ఘనత మోదీకి చెందుతుందని ఈటల చెప్పారు.దేశం సుస్థిరంగా ఉండాలన్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడాలన్నా దేశంలో బీజేపీతోనే సాధ్యమన్నారు. అల్వాల్ ప్రాంతంలో ఫ్లై ఓవర్లు నిర్మాణం, పేదల ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు.

# మాలల మద్దతు దానం నాగేందర్ కే



**సికింద్రాబాద్:** రాష్ట్రంలో మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి స్వార్థ రాజకీయాలు చేసే సికింద్రాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి ఓటమే ధ్యేయంగా మాలల పంతం, కిషన్ రెడ్డి అంతం అనే నినాదంతో ప్రజలలోకి వెళతామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్. వర్కింగ్ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ) లు స్పష్టం చేశారు.. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ను మాల సంఘాల జేఏసీ నాయకులు కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. అనంతరం సికింద్రాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెరుకు రామచందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటులో కాంగ్రెస్ తరఫున పోటీలో ఉన్న దానం నాగేందర్ కు మాల సంఘాలన్ని మద్దతు తెలిపి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ వ్యాప్తంగా దళితులుపైన, క్రైస్తవులపైన, ఆదివాసీలపైన జరిగిన అనేక దాడులను ఖండించారు. దేశంలోని ప్రజలందరికీ రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధంతో బీజేపీ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపు నిచ్చారు. మోదీ హయాంలో ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటికరించి అంబానీ, ఆదానిలకు కట్టబెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాలు ఇవ్వలేదు, విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చింది, విద్యార్థులు, యువకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని వివరించారు.

# ఎంపీ నవనీత్ కౌర్ పై కేసు నమోదు



**షాద్ నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కర్నార్ మీటింగ్ లో వ్యాఖ్యల పై ఎంపీ నవనీత్ కౌర్ పై కేసు నమోదుఅయింది. ఎన్నికల అధికారుల ఫిర్యాదు మేరకు భారతీయ జనతా పార్టీ ఎంపీ నవనీత్ కౌర్ పై షాద్ నగర్ లో కేసు నమోదు అయింది.. కాంగ్రెస్ కు ఓటు వేస్తే పాకిస్తాన్ కు వేసినట్టే అని వ్యాఖ్యలు చేయడంతో తీవ్రంగా పరిగణించిన అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# భైంసాలో భారీ పోలీసు బందోబస్తు



**నిర్మల్:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణం ప్రశాంతంగా ఉందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. నిన్న రాత్రి జరిగిన సంఘటనలో సీసీ ఫుటేజ్ ఆధారంగా 23 మందిని అదుపులోకి తీసుకొని వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. ఇలాంటి ఉద్రేకాలకు దారితీసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. భైంసా పట్టణం ప్రశాంతంగా ఉందని ఎలాంటి పుకార్లను నమ్మకుండా ప్రజలందరూ సంయమనం పాటించాలని సూచించారు. భైంసా పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు

# మాగంటి గోపీనాథ్ ఆయన అనుచరులపై కేసు నమోదు



**హైదరాబాద్:** బోరబండ పీఎస్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, అతను అనుచరులైన విజయసింహారెడ్డి, బైక్ రమేష్ పై పోలీస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో నియమాలను ఉల్లంఘించి పార్టీ కండువాలతో మసీదులోకి వెళ్లడంతో పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వీరిపై 188,290, 20,76 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# నిరుద్యోగం ఓ నిప్పుల కొలిమి......!




ఇండియాలో ఉద్యోగం తెల్ల రాళ్ళ రాశిలోని బియ్యపు గింజ వంటిది. నీడ పట్టు పనులు బహుతక్కువ. మామూలుగానే నిరుద్యోగం భారీ ఎత్తున తాండవిస్తుంటుంది. అందుచేత జనసామాన్యం ఉద్యోగాల కోసం కలగనరు. కాయకష్టం చేసి కడుపు నింపుకునేవారే ఎక్కువ. దేశ కార్మిక శక్తిలో 90 శాతం మంది అసంఘటిత రంగంలోనే ఉన్నారు. ఆధునిక సాంకేతికత ప్రజల నిత్యజీవితాల్లో ఉనికిని పెంచుకున్న కొద్దీ సంప్రదాయ వృత్తులు నాశనమైపోవడం తెలిసిందే. వ్యవసాయం గిట్టుబాటుకాక దాని అనుబంధ వృత్తులు కూడా చతికిలబడి పల్లెల నుంచి పట్టణాలకు నగరాలకు వలసలు ముమ్మరించి చాలాకాలమయింది. పదేళ్ల పాలనలో పాతిక కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని, తమను మళ్ళీ గెలిపిస్తే వచ్చే ఐదేళ్ల నాటికి దేశాన్ని ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక శక్తిగా చేస్తామని బీజేపీ ఘనంగా చెప్పుకొంటున్నది. ప్రధాని మోదీ అంచనా వేస్తున్నట్టు 2029 నాటికి ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించినప్పటికీ పేద దేశంగానే కొనసాగుతుందని రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ఈ మధ్యనే తెలియజేశారు. తలసరి ఆదాయంలో మనం ప్రపంచంలో 139వ స్థానంలో ఉన్నామని, అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సమాఖ్య వ్యవస్థ వర్ధిల్లి, రాష్ట్రాలు బలంగా ఉండాలని, చట్టబద్ధ పాలన నెలకొనాలని, స్వతంత్ర వ్యవస్థలుండాలని సుబ్బారావు గుర్తుచేస్తున్నారు. లోక్‌నీతి సిఎస్‌డిఎస్ ప్రస్తుత (2024) లోక్?సభ ఎన్నికల కోసం జరిపిన విస్తృత సర్వేలో 62శాతం మంది ఉద్యోగాలు దొరకడం లేదని వాపోయారు. సర్వే చేసినవారిలో ఎక్కువగా ముస్లింలు (67శాతం) ఉద్యోగావకాశం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. వారి మాదిరిగానే హిందువులలోని ఎస్సీలు, బీసీలు (63 శాతం) ఎస్టీలు (57శాతం) నిరుద్యోగంలో మగ్గుతున్నారని సర్వే వివరించింది. అగ్రవర్ణాల్లో 57 శాతం మంది ఉద్యోగాలు దొరకడం కష్టంగా ఉన్నట్టు చెప్పారు. అదే సమయంలో వారిలోని 12 శాతం మంది సులభంగానే దొరుకుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలకు ఉద్యోగం మరింత కష్టంగా ఉంటోంది. ఏటా కోటి ఏభై లక్షల మంది ఉద్యోగార్థులు అదనంగా వచ్చి చేరుతున్న దేశంలో నిరుద్యోగాన్ని అంతమొందించడం ఆషామాషీ చర్యలతో సాధ్యమయ్యేది కాదు. పేద, మధ్యతరగతి యువతకు నాణ్యమైన విద్య నేర్పించి ఆధునిక ఉపాధి వ్యాపకాలకు అవసరమయిన ప్రత్యేక నిపుణతలు చేకూర్చవలసి ఉంది. అందుకే విద్య, వైద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ వ్యయం బాగా పెరగాలని ఆర్థికవేత్తలు పదేపదే చెబుతున్నారు. ప్రైవేటు స్పర్ధతో పులకించిపోతున్న పాలకులకు ఇది రుచించడం లేదు. నిరుద్యోగం పెరుగుదల రేటు 45 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా 2017–18లో 6.1శాతానికి ఎగబాకింది. కోవిడ్ ముమ్మరించిన 2020 ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో 20.8 శాతానికి చేరుకొని విలయ నాట్యమాడింది. ఆ కాలంలో పట్టణాల నుంచి పల్లెలకు ఎదురు వలసలు విజృంభించాయి. ఆ విపత్కాలంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం విశేషంగా తోడ్పడింది. ఎంతగా అంటే 2019లో ఈ పథకం ద్వారా 260 కోట్ల వ్యక్తి దినాల ఉపాధి పని కల్పించగా 2021లో అది 390 కోట్ల వ్యక్తి దినాలకు పెరిగింది. భూమిలేని నిరుపేద గ్రామీణ వ్యవసాయ కార్మికులకు పని హక్కును కల్పించడానికి యూపీఏ ప్రభుత్వం ఆవిష్కరించిన ఈ పథకాన్ని బలహీనపరచేందుకు కేంద్రంలోని అధికారపక్షం శతవిధాలా ప్రయత్నించింది. ఈ పథకానికి ఆధార్ అనుసంధానమనే గుదిబండను వేయొద్దని సుప్రీంకోర్టు ఆదేశించినా ఫలితం లేకపోయింది. దీనికి బడ్జెట్?లో కేటాయింపుల కోత వంటి చర్యలకూ ప్రభుత్వం పాల్పడింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పెద్ద నోట్ల రద్దు పథకం, వస్తు సేవల పన్ను (జీఎస్టీ) నిరుద్యోగాన్ని, నిర్వ్యాపారాన్ని పెంచాయి. కింది స్థాయి కార్మికుల పనులను హరించివేశాయి. అనాలోచితంగా ప్రకటించిన ఆకస్మిక లాక్ డౌన్ అసంఘటిత రంగ కార్మిక లోకాన్ని కష్టాల కొలిమిలో తోసివేసింది. నిరుద్యోగాన్ని తగ్గించడానికి శాస్త్రీయమైన దారులు అనుసరించని మోదీ ప్రభుత్వం దానిని అంచనా వేయడానికి అంతవరకు గల పద్ధతులను కూడా రద్దు చేసింది. ప్రభుత్వం చేపట్టే వార్షిక ఉద్యోగ నిరుద్యోగ సర్వేకి 2017లో స్వస్తి చెప్పింది. కార్మిక విభాగం (లేబర్ బ్యూరో) మూడు మాసాలకు ఒకసారి నిర్వహించే వ్యాపార సంస్థల సర్వేని కూడా మాన్పించింది. ఆచరణలో నిరుద్యోగం లోతులు తెలుసుకోడానికి ఏర్పాటు చేసిన శాస్త్రీయ పద్ధతులకు నిలువ నీడ లేకుండా చేస్తూ నిరుద్యోగానికి సంబంధించి పూర్తి వివరాలు అందుబాటులో లేవని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిస్సహాయత ప్రకటించడం విడ్డూరంగా లేదూ? ఉద్యోగాలు ఎప్పటికీ దొరక్కపోవడంతో విసిగిపోయిన కోట్లాది నిరుద్యోగులు దుర్భరమైన ఆర్థిక బాధలను తట్టుకోడానికి స్వయం ఉపాధులను ఆశ్రయిస్తున్నారని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా%–%2023 నివేదిక నిగ్గుదేల్చింది. కార్మికులకు విశేషంగా పనులు కల్పించగల తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి మోదీ ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మ నిర్భర్ భారత్' పథకాలను ప్రారంభించింది. ఇవి వచ్చిన తర్వాత 2016%–%2021 మధ్య తయారీ రంగంలో ఉద్యోగాలు సగానికి పడిపోయాయి. కోవిడ్‌కి ముందే దేశ తయారీ రంగం కునకడం మొదలుపెట్టింది. ఉద్యోగం ముఖం చాటు చేసినప్పుడు మెజారిటీ కార్మికులు నిర్మాణ రంగాన్ని ఆశ్రయిస్తారు. కోట్లాదిమంది దీనిపైనే ఆధారపడి బతుకుతున్నారు. దేశంలో ఆర్థిక వ్యత్యాసాలు బ్రిటిష్ పాలనలో కంటే గత పదేళ్ళలోనే ఎక్కువని ప్రపంచ అసమానతల లాబ్ తరఫున ఇటీవల అధ్యయనం జరిపిన నలుగురు ప్రఖ్యాత ఆర్థికవేత్తలు నిర్ధారించారు. చదువుకుంటే ఉద్యోగం వస్తుందనేది ఇండియాలో రుజువు కావడం లేదని, ఉన్నత చదువులు చదివే కొద్దీ కొలువు దూరమవుతున్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ తాజా నివేదిక స్పష్టం చేసింది. దేశంలోని నిరుద్యోగుల్లో 83 శాతం మంది యువతేనని వీరిలో 65 శాతం మంది చదువుకున్నవారేనని ఈ నివేదిక వెల్లడించింది. నిరుద్యోగుల్లో విద్యావంతులు 2000లో 18 శాతం కాగా 2022లో 35 శాతానికి పెరిగారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నాయని భావిస్తున్న 30 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ప్రధానికి చేతులు ఎందుకు రావడం లేదు? కంటి తుడుపుగా 60, 70 వేల నియామక పత్రాలు పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు.

# రిజర్వేషన్లను ఎత్తేస్తే దేశం అగ్నిగుండమే..!

**హైదరాబాద్ :** బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ అధ్యక్షతన "రాజ్యాంగ రక్షణ– రిజర్వేషన్ల పరిరక్షణ" పై అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున జాతీయ పార్టీలతోబాటు ప్రాంతీయ పార్టీల నాయకులు , విద్యార్థి నాయకులు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, ఉద్యమకారులు , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్టు తులసి శ్రీమాన్ ఈ కార్యక్రమానికి సంధాన కర్తగా వ్యవహరించారు. అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా అనే అంశం పై వివిధ పార్టీల కు చెందిన నేతలు మాట్లాడారు..రిజర్వేషన్ల ఎత్తివేత ఆరోపణలపై ప్రధాని స్పష్టత నివ్వాలి అనే విషయం పై వక్తలు మాట్లాడారు రాజ్యాంగాన్ని రద్దు చేస్తారన్న చర్చను ప్రతిపక్షాలు నేడు జాతీయవ్యాప్తంగా కొనసాగిస్తున్న నేపథ్యంలో బీసీ ఎస్సీ ఎస్టీలు ఆందోళన చెందుతున్నారనీ ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిజెపి పైన ఉన్నదని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ప్రధాని మోదీని అప్పీల్ చేసారు.. రిజర్వేషన్లను ఎత్తేస్తే దేశం అగ్నిగుండం అవుతుందన్నారు..అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా అని ప్రశ్నించారు.. అట్టడుగు వర్గాల అవకాశాల్ని హరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు ..మా మనుగడ ప్రశ్నార్థకం అయితే మానవ బాంబులమవుతామన్నారు.రాజ్యాంగం ద్వారా సిద్ధించాల్సిన రిజర్వేషన్ ఫలాలు నేటికీ బీసీలకు పూర్తిస్థాయిలో చెందకుండానే రిజర్వేషన్లను ఎత్తేయడం అమానుష చర్యగా అభివర్ణించారు. నేడు అస్తవ్యస్థంగా కొనసాగుతున్న రిజర్వేషన్ వ్యవస్థ వలన దేశంలోని బీసీలు ఎస్సీలు ఎస్టీలు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు..బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణ పేదలకు అలవోకగా నీట్,ఐఐటి,యూపీఎస్సీ లాంటి పరీక్షల్లో ఉద్యోగ నియామకాల్లో లబ్ధి చేకూరుతున్న విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాస్త్రీయంగా, సంఖ్యా పరంగా మాజీ ఎమ్మెల్యే , మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్ వివరించారు.

# 'అసెంబ్లీ' జోష్‌తోనే.. క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ దూకుడు




**మహబూబాబాద్ :** అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన జోష్‌తోనే.. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ దూకుడు చూపుతోంది. పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ఉన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పకడ్బందీ వ్యూహాలతో ఈ ఎన్నికలో విజయం సాధించే దిశగా అటు ఎమ్మెల్యేలు.. ఇటు శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. దీంతో ఎన్నికల ప్రచారం క్షేత్రంలో కాంగ్రెస్ దూసుకుపోతోందన్న చర్చ జరుగుతోంది. మంత్రి తుమ్మల... నిరంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ గెలుపు బాధ్యతలను వారి భుజస్కందాలపైనే వేసుకోవాలంటూ చేసిన సూచనలు కార్యరూపం దాల్చుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల విజయోత్సవ ఊపుతోనే ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటింగ్ తగ్గకుండా మరింత పెంచే దిశగా సర్వశక్తులు ఒడ్డుతోంది. ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు బాధ్యతలు మీదేసుకున్న ఎమ్మెల్యేలు గ్రామాలు, బూత్‌ల వారీగా ప్రచారం ముమ్మరం చేశారు. మరోవైపు బీఆర్‌ఎస్ నుంచి తమ పార్టీ వైపు దృష్టి సారించిన చోటామోటా నాయకులకు మంచి భవిష్యత్ కల్పిస్తామంటూ చేరికల తలుపులను బార్లా తెరిచారు. మొదట్లో ప్రతిపక్షాలను తమ పార్టీలో చేర్చుకోవద్దని అభ్యంతరాలు వ్యక్తం చేసిన స్థానిక నాయకత్వానికి నచ్చచెబుతూ.. ఎవరు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారో తెలుసుకుని మరీ చేరికలను ప్రోత్సహిస్తున్నారు. బీఆర్‌ఎస్‌లోనే ఉంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో మౌనంగా ఉన్న మండల స్థాయి నాయకులను కూడా పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. మొత్తానికి ఏ కోణంలో కూడా కాంగ్రెస్ ఓట్లు చేజారిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ఐఒసి ఛైర్మన్ పదవికి శ్యామ్ పిట్రోడా రాజీనామా...

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రవాస భారతీయుల విభాగం ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఒసి) ఛైర్మన్ పదవికి శ్యామ్ పిట్రోడా రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను కాంగ్రెజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఆమోదించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ సోషల్ మీడియాలో ప్రకటించారు. కాగా, పిట్రోడా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారతీయులందరూ సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తారని, భిన్నత్వంలో ఏకత్వమనేది భారత విశిష్ట లక్షణమని తెలిపారు. భిన్నత్వం గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ఈశాన్య ప్రాంత ప్రజలు చైనీయులు మాదరిగానూ, పశ్చిమ ప్రాంత ప్రజలు ఆరబ్లుగానూ, దక్షిణ ప్రాంత ప్రజలు ఆఫ్రికన్లు మాదరిగానూ కనిపిస్తారని పేర్కొన్నారు. అయితే ఈ వైవిధ్యాన్ని దేశ ప్రజలంతా ఆహ్వానిస్తారని తెలిపారు. 'మనమంతా సోదరులం. మనమంతా వివిధ భాషలు, వివిధ మతాలు, విభిన్న దుస్తులు, ఆహారాన్ని ఆమోదిస్తాం' అని పిట్రోడా చెప్పారు. అయితే పిట్రోడా వ్యాఖ్యలు 'వర్ణ' వివక్షకు అద్దం పడుతున్నాయంటూ బిజెపి, సంఘ్ పరివార్ పెడార్థాలు తీసి వివాదం రాజేసింది. ప్రధాని మోడీ సైతం విమర్శలు గుప్పించారు. పిట్రోడా వ్యాఖ్యలకు 'యువరాజు' రాహుల్ గాంధీ సమాధానమివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఐఒసికి పిట్రోడా రాజీనామా చేశారు.

కాగా, పిట్రోడా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారతీయులందరూ సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తారని, భిన్నత్వంలో ఏకత్వమనేది భారత విశిష్టలక్షణమని తెలిపారు. భిన్నత్వం గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ఈశాన్య ప్రాంత ప్రజలు చైనీయులు మాదరిగానూ, పశ్చిమ ప్రాంత ప్రజలు ఆరబ్లుగానూ, దక్షిణ ప్రాంత ప్రజలు ఆఫ్రికన్లు మాదరిగానూ కనిపిస్తారని పేర్కొన్నారు.



# గాజాలో మూడొంతులు ధ్వంసం......!



గాజా : గత ఏడు మాసాలుగా గాజాపై జరుగుతున్న యుద్ధంలో మూడు వంతులకు పైగా నగరం నేలమట్టమైందని, ఐదు ఆస్పత్రులు శిధిలాల కుప్పలుగా మారాయని ఉపగ్రహ ఛాయా చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. జనాభాతో కిక్కిరిసి పోయిన రఫాలోకి ఇంకా పదాతిదళాలు ప్రవేశించడానికి ముందుగానే మొత్తంగా ఆ ప్రాంతమంతా ధ్వంసమైంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో నష్టాన్ని, విధంసాన్ని తాము చూడలేదని, అధ్యయనం చేయలేదని న్యూయార్క్ యూనివర్శిటీలో పిహెచడ్ చేస్తున్న కారే సచెర్ వ్యాఖ్యానించారు.

గాజా ఉపగ్రహ చిత్రాలపై ఆయన అధ్యయనం చేస్తున్నారు. ఈ భూమండలంపై అత్యంత జన సాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఒకటైన గాజాలో యుద్ధం మొదలవడానికి ముందు 23లక్షల మంది ప్రజలు నివసించేవారు. కేవలం 365 చదరపు కిలోమీటర్ల భూభాగంపైనే వీరందరూ మనుగడ సాగిస్తున్నారు. ఏప్రిల్ 21నాటికి గాజా భవనాల్లో 56.9శాతం ధ్వంసమయ్యాయి. దాడులు జరపడం ఆరంభించిన మొదటి రెండు మూడు నెలల్లోనే చాలా వేగంగా విధ్వంసం చోటు చేసుకుందని సచెర్, ఓరెగావ్ యూనివర్శిటీలో భౌగోళిక శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ అయిన జమాన్ వాన్ డెన్ హెూక్లు తెలిపారు.

అయిదు ఆస్పత్రులు నేలమట్టమయ్యాయి. ప్రతి మూడు ఆస్పత్రుల్లో ఒకటి కేవలం పాక్షికంగా పనిచేస్తోంది. 70శాతానికి పైగా పాఠశాలలు రాళ్ళ గుట్టలుగా మారాయి. ఇక ఆరాధనా స్థలాలకు వస్తే 61.5శాతం మసీదులు ధ్వంసమయ్యాయి. రెండో ప్రపంచ యుద్ధంలో బాగా ధ్వంసమైన జర్మన్ నగరం డ్రెస్డన్ కన్నా గాజాలో విధ్వంసం స్థాయి ఎక్కువగా వుందని వారు వ్యాఖ్యానించారు.

# కుర్చీపట్టుకు వేలాడుతున్న సైనీ...!



చండీగఢ్ : హర్యానాలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు కాంగ్రెస్ శిబిరంలో చేరడంతో హర్యానా రాజకీయాలు వేడెక్కాయి. ప్రభుత్వం మైనార్టీలో పడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి నాయబ్ సైనీ ఇంకా కుర్చీ పట్టుకొని వేలాడుతున్నారు. తాను రాజీనామా చేసేది లేదని తెగేసి చెబుతున్నారు. ప్రస్తుతం 88 మంది సభ్యులున్న రాష్ట్ర శాసనసభలో బిజెపికి 43 మంది ఎమ్మెల్యేల మద్దతు మాత్రమే ఉంది. ప్రభుత్వం మైనారిటీలో పడినందున వెంటనే రాష్ట్రపతి పాలన విధించి, ముందస్తు ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఉదరు భాన్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని అన్నారు. ఇదిలావుండగా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించిన ముగ్గురు స్వతంత్రులు రో%ఎ%తక్లో ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాతో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గన్నారు. ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న విషయాన్ని రాష్ట్ర గవర్నరుకు తెలియజేశామని వారు చెప్పారు. బిజెపికి మద్దతు ఇస్తున్న 43 మంది ఎమ్మెల్యేల్లో ఇద్దరు స్వతంత్రులు కూడా ఉన్నారు. అవసరమైతే ప్రభుత్వానికి వ్యూహాత్మక మద్దతు ఇస్తామని నలుగురు సభ్యులున్న జన్నాయక్ జనతా పార్టీ (జెజెపి) చెబుతోందని బిజెపి అంటోంది. అయితే తాము ప్రతిపక్ష నేత భూపేందర్ సింగ్ హూడాకే మద్దతు ఇస్తామని జెజెపి నేత దుష్యంత్ చౌతాలా తేల్చి చెప్పడంతో బిజెపి ఆశలు అడియాసలయ్యాయి. జెజెపి మార్చిలోనే బిజెపి ప్రభుత్వం నుండి బయటికి వచ్చింది. నాయబ్ సైనీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని కూల్చేందుకు కాంగ్రెస్ ముందుకు వచ్చిన పక్షంలో తాము మద్దతు ఇస్తామని జెజెపి స్పష్టం చేసింది. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సింది కాంగ్రెస్ మాత్రమేనని దుష్యంత్ చౌతాలా చెప్పారు. రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం నాయబ్కు లేదని అన్నారు. తాను బలహీనుడినని ఆయన అంగీకరించారని వ్యాఖ్యానించారు.

# ఘనంగా డియెన్ బీన్ ఫు పోరాట 70వ వార్షికోత్సవాలు...



హనోయి : మే 7 వియత్నాంలోని డియెన్ బీన్ ఫులో జరిగిన డియెన్ బీన్ ఫు పోరాటం విజయాన్ని స్మరించుకునే రోజు. ఫ్రెంచ్ వలసవాద సైన్యం వియత్నామీ పోరాట దళాల చేతిలో ఓడిపోయింది.

దీంతో ఇండోచైనాపై ఫ్రెంచ్ ఆక్రమణకు తెరపడింది. డియెన్ బీన్ ఫు వద్ద, జనరల్ వో ఎంగుయెన్ గియాపి నేతృత్వంలోని వియత్నామీ దళాలు ఉత్తర-పశ్చిమ వియత్నాంలోని వారి పర్వత దండు వద్ద భారీ ఫిరంగి కాల్పులతో ఫ్రెంచ్ దళాలను చిత్తు చేశాయి. 1954లో వారి లంగుబాటు దాదాపు ఒక శతాబ్దపు ఫ్రెంచ్ వలస పాలనకు ముగింపు పలికింది.సిటీ సెంటర్లో ప్రధాన మంత్రి ఫామ్ మిన్ చిన్హ్ మాట్లాడుతూ, చారిత్రాత్మక విజయం ''వియత్నాం విప్లవానికే కాదు %-% ఇది ప్రపంచవ్యాప్తంగా వలసవాద పతనానికి ఒక చిహ్నాం. స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం పోరాడటానికి ఇతర దేశాలను ప్రేరేపించిన ఒక గొప్ప సంఘటన" అని చెప్పారు. సైనిక కవాతులో వేలాది మంది స్థానికులు, వెటరన్ యోధులు, వియత్నామీస్ జెండాలను ఊపుతూ ఉత్సాహపరిచారు.వీరిలో 94 ఏళ్ల న్గుయెన్ ట్రూంగ్ డంగ్ కూడా ఉన్నారు. యుద్ధంలో అతను కలిసి పోరాడిన స్నేహితులను కలవడానికి ఈ సంఘటన తనకు మంచి అవకాశం అని అన్నారు.ఫ్రెంచ్ రక్షణ మంత్రి సెబాస్టియన్ లెకోర్ను కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉన్నత స్థాయి ఫ్రెంచ్ అధికారి ఒకరు మాజీ యుద్ధభూమిని సందర్శించి, స్మారక కార్యక్రమాలకు హాజరు కావడం ఇదే మొదటిసారి.

# మణిపూర్ హింసాకాండపై 11,000 అఫిడవిట్లు



న్యూఢిల్లీ : మణిపూర్ హింసాకాండపై ముగ్గురు సభ్యుల దర్యాప్తు కమిటీకి (సిఓఐ) 11,000 అఫిడవిట్లు వచ్చినట్లు సీనియర్ ప్రభుత్వ అధికారి గురువారం తెలిపారు. ఈ అఫిడవిట్లలో అధిక శాతం హింసాకాండలో ప్రభావితమైన బాధితుల నుండి వచ్చాయని అన్నారు. మరికొన్నింటిని కొండ, లోయ ప్రాంతాల్లోని పౌర సమాజ బృందాలు దాఖలు చేశాయని చెప్పారు. ఇప్పటి వరకు అందిన అన్ని అఫిడవిట్లను సిఓఐ పరిశీలించిందని, హింస ఇతర సంబంధిత సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు మణిపూర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుండి త్వరలో స్పందన కోరనుందని ఆ అధికారి తెలిపారు. ప్రభుత్వ అధికారులతో సహా సాక్షులను కూడా విచారించాలని సిఓఐ భావిస్తోందని అన్నారు."స్టేట్మెంట్, ఆరోపణలు, ఫిర్యాదులు" అఫిడవిట్ల రూపంలో సమర్పించాల్సిందిగా ఈ కమిటీ గతేడాది నవంబర్లో ప్రజలకు సూచించింది. అఫిడవిట్లను నమోదు చేసేందుకు ప్రోత్సహించేలా సహాయక శిబిరాల్లో హెల్ప్ డెస్క్లను ఏర్పాటు చేసినట్లు ఈ కమిషన్ నియమించింది. నోటరీలు, చట్టపరమైన అధికారులను నియమించిందని, ప్రజలు తమ ఫిర్యాదులను హెల్ప్డెస్క్ సిబ్బంది టైప్ చేస్తారని అన్నారు. ప్రజల నుండి ఎలాంటి రుసుము వసూలు చేయరని అన్నారు. గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి అజరు లంబా నేతృత్వంలో మాజీ ఐఎఎస్ అధికారి హిమాన్షు శేఖర్ దాస్, మాజీ ఐపిఎస్ అధికారి అలోక్ ప్రభాకర్లను దర్యాప్తు కమిటీగా కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ గతేడాది జూన్లో నియమించిన సంగతి తెలిసిందే.

# ఇసిని కలవనున్న 'ఇండియా' నేతలు...




న్యూఢిల్లీ : లోక్సభ ఎన్నికల్లో ప్రతీ దశ ముగిసిన తరువాత పూర్తి పోలింగ్ శాతాన్ని వేగంగా విడుదల చేయాలని డిమాండ్తో ఎన్నికల కమిషన్ను ఇండియా వేదిక నాయకులు గురువారం కలవనున్నారు. అలాగే, బిజెపి నాయకులు తన ఎన్నికల ప్రచారంలో 'మతపరమైన ప్రసంగాలు' చేయడంపై కూడా ఫిర్యాదు చేయనున్నారు. ఈ విషయాన్ని ఇండియా వేదికకు చెందిన పార్టీల నాయకులు బుధవారం తెలిపారు. గురువారం మధ్యాహ్నం తరువాత ఎన్నికల కమిషన్ను కలవనున్న నాయకులు మెమోరాండం సమర్పిస్తారని, తమ డిమాండ్లపై అధికారులతో చర్చిస్తారని వెల్లడించారు. కాగా, ఇప్పటికే జరిగిన రెండు దశల్లోనూ పోలింగ్ శాతం విడుదల్లో అసాధారణ జాప్యంపై ఎన్నికల కమిషన్కు సిపిఎం, కాంగ్రెస్, టిఎంసి పార్టీలు విడివిడిగా లేఖలు రాసాయి. అసాధారణ జాప్యంపై ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నెల 7న కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే వివిధ ప్రతిపక్ష పార్టీలకు రాసిన లేఖలో 'ఇసి విడుదల చేసిన పోలింగ్ శాతం వివరాల్లో 'వ్యత్యాసాలు' ఉన్నాయి' అని ఆరోపించారు. ఈ అంశంపై 'సమిష్టిగా, ఐక్యంగా, ఖచిత్చంగా' తమ స్వరాన్ని పెంచాలని ఇండియా వేదిక నాయకులను కోరారు.

# కాంగ్రెసుకు హామీలు కలిసి వచ్చేనా...!

కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు ఉంచిన హామీలు, వాగ్దానాలు కలిసి వచ్చేనా! అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అధికారం చేపట్టేందుకు, బిజెపిని లోక్సభ ఎన్నికల్లో నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు పెట్టిన హామీలు ఓటర్లు ఆదరించి ఆ పార్టీకి బాసటగా నిలుస్తారా.. ఎటు వైపు మొగ్గు చూపుతారు అన్న చర్చ రాజకీయ వేడిని పుట్టిస్తున్నది.కేంద్రంలో పదేళ్ళుగా అధికారంలో ఉన్న బిజెపి ఓటమికి కాంగ్రెస్ ప్రకటించిని ఐదు న్యాయ హామీలు విజయతీరం వైపు నడిపిస్తాయా! హామీలు ఏమేరకు ఫలితాలు ఇస్తాయన్న చర్చోపచర్చలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు న్యాయాల పట్ల ఒకింత ప్రజల నుంచి సానుకూలత వ్యక్తమవుతున్నప్పటికీ భౌతికంగా ఓటు రూపేణ ఆ పార్టీ మలుచుకుంటుందా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

'ఇండియా' కూటమిలో అనేక రాజకీయ పక్షాలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ పలు హామీలతో పాటు 'యువ న్యాయం', 'నారీ న్యాయం', 'రైతు న్యాయం', 'శ్రామిక న్యాయం', 'సామాజిక న్యాయం' వుంటి ఐదు గ్యారంటీలను ప్రకటించింది. సిపిఐ, సిపిఐ (ఎం), ఆర్జెడి, సమాజ్వాజ్ పార్టీ, డిఎంకె, నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ, శివసేనా, నేషనల్లిస్టు కాంగ్రెస్ పార్టీ, జార?ండ్ ముక్తి మోర్చా వంటి పార్టీలు కాంగ్రెస్ పార్టీతో జతకట్టి లోక్సభ ఎన్నికలు 2024 పోటీ పడుతున్నాయి. 'ఇండియా' కూటమిలో ఉన్న పార్టీలు వేరువేరుగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించాయి. కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీతో పలు పార్టీలు పొత్తు పెట్టుకోగా, మరికొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్తో జతకట్టకుండా ఆయా పార్టీలు ఎన్నికల గోదాలో తలపడుతున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీల ప్రభావంచూపి విజయాన్ని ఏమేరకు అందిస్తాయన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. 'ఇండియా' కూటమిలోని భాగ్యస్వామ్య పక్షాలు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ఓటర్లు ఆదరిస్తారా! కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారంటీలతో పాటు ఇతర హామీల వైపు మొగ్గు చూపుతారా అన్న అంశాలు గట్టిగా వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలను ఒక్కసారి పరిశీలిద్దాం. 'సమన్యాయం' గ్యారంటీలో జనగణనతో పాటు ఆర్థిక, సామాజిక అంశాలతో కూడిన కులగణన, రిజర్వేషన్ హక్కు, రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సి, ఎస్టి, ఒబిసిలకు రిజర్వేషన్ 50% మించకూడదనే పరిమిత తొలగింపు ఎస్సి, ఎస్టిలకు ఉపప్రణాళిక, ఎస్సి, ఎస్టి వర్గాల జనాభా ప్రాతిపదికన వార్షిక బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు, జల్, జంగల్, జమీన్ కై చట్టపరమైన హక్కులు అమ లు, గిరిజన, ఆదివాసీ సమస్యలను సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చింది. 'రైతు సమన్యాయం'లో స్వామినాథన్ కమిటీ సిఫారస్లను అనుసరించి పంటలకు మద్దతు ధర చట్టబద్ధత, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ కోసం కృషి పంట నష్టం జరిగిన రైతులకు పంటల బీమా పథకం ద్వారా 30 రోజుల్లో పరిహారం.

రైతులకు లాభసాటి స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులు, ఎగుమతులు, దిగుమతులు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ భరోసానిచ్చింది. 'కార్మిక న్యాయం' ఆరోగ్య హక్కు చట్టం ద్వారా ప్రతి కార్మికునికి ఉచిత వైద్య పరీక్షలు, మందులు, ఆపరేషన్తో కూడిన ఆరోగ్య రక్షణ, కనీస వేతనం రోజుకు రూ. 400 చొప్పున జాతీయ ఉపాధి పథకం అమలు, పట్టణ ప్రాంతాల కార్మికులకు ఉపాధి చట్టం హామీ, అసంఘటిత కార్మికులకు జీవితభద్రత ప్రమాద బీమా వర్తింపు, కీలక ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు విధానం రద్దు చేస్తామని స్పష్టమైన హామీలను ఓటర్లు ముందు ఉంచింది. 'యువ న్యాయం' కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 30 లక్షల ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, విద్యావంతులైన యువకులకు నెలకు రూ. 8,500 చొప్పున సంవత్సరానికి లక్ష రూపాయలు ఉపకార వేతనం, అన్ని ప్రవేశ పరీక్షల లీకేజీలను అరికట్టేందుకు కొత్త చట్టం, కార్మికులకు సామాజిక భద్రతతో కూడిన అనువైన పరిస్థితులు ఏర్పాటు, యువకిరణాల పేరిట రూ. 5 వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని మరో హామీని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది.

'మహిళ న్యాయం' పేరిట పేద మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 50% రిజర్వేషన్లు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, కార్మికుల వేతనాల పెంపు, ప్రతి గ్రామంలో మహిళల రక్షణ కోసం మహిళ అధికారిని నియమిస్తాం. ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు గృహవసతి కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మరో గ్యారంటీని ఓటర్ల ముందు ఉంచింది. కాగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఐటిఐఆర్ ప్రాజెక్టు పునర్ ప్రారంభం,విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, హైదరాబాద్ ఐఐఎం, పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా, దక్షిణ భారత దేశంలో నీతిఆయోగ్ కార్యాలయం హైదరాబాద్లో ఏర్పాటు, నూతన ఎయిర్పోర్టులు, మణుగూరు, రామగుండం నూతన రైల్వే నిర్మాణం, నాలుగు సైనిక పాఠశాలల ఏర్పాటు, నవోదయ విద్యాలయ సంస్థల సంఖ్య పెంపు, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు, భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఏర్పాటు, నేషనల్ ఏవియేషన్ యూనివర్శిటీ ఏర్పాటు, 73, 74 రాజ్యాంగ సవరణ క్రింద కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా పంచాయతీలకు బదిలీ చేయడం, ప్రతి ఇంటికీ సౌరశక్తి సరఫరా, హైదరాబాద్లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్ బెంగళూరు కారిడార్, హైదరాబాద్ నాగపూర్ ఇండస్ట్రీయల్ కారిడార్, సింగరేణి కారిడార్ ఏర్పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక వినోద కేంద్రం ఏర్పాటు, మేడారం సమ్మక్క సారక్క జాతరకు జాతీయ హెూదా కల్పిస్తామని ప్రత్యేక హామీలను తెలంగాణ ప్రాంతానికి కురిపించింది. కాంగ్రెస్ పార్టీ హామీలు ఎంత వరకు ఫలిస్తాయన్న విషయం జూన్ 3న తేలనున్నది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం తాము ఓటర్ల ముందు ఉంచిన హామీల పట్ల సానుకూలత వ్యక్తం చేస్తారన్న విశ్వాసంతో ఉంది.

# మీరు మొదటిసారి తల్లి అయ్యారా.......?

తల్లి కావడం చాలా అందమైన అనుభూతి. పిల్లల పెంపకం కోసం, అతని ప్రతి ఆనందం కోసం తల్లి చాలా చేస్తుంది. అయితే ఈ ప్రయాణం అంత సులభం కాదు. ప్రారంభంలో ఒక బిడ్డ పుట్టినప్పుడు ఇది తల్లికి చాలా సంతోషకరమైన సమయం.అయితే దీనితో పాటు వారిపై భారీ బాధ్యత కూడా వస్తుంది. పిల్లల పోషణకు చాలా బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ సమయంలో స్త్రీలలో అనేక రకాల శారీరక మార్పులు కూడా కనిపిస్తాయి. దీంతో వారు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. అటువంటి పరిస్థితిలో ఇవన్నీ వారి మానసిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. చాలా సార్లు మహిళలు ప్రసవానంతర డిప్రెషన్‌కు గురవుతారు. మీరు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చిన్న బాధ్యతను మరింత మెరుగ్గా నిర్వర్తించగలుగుతారు. అందువల్ల మొదటిసారి తల్లి అయిన తర్వాత, మీరు మీ శారీరక, మానసిక ఆరోగ్యం రెండింటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. విశ్రాంతి, చికిత్సతో శరీర వ్యాధులు నయమవుతాయి. కానీ మీ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మీ ఇష్టం. ఈ సమయంలో మీరు ఈ విషయాలపై శ్రద్ధ వహించాలి.

మీ కోసం సమయం తీసుకోండి: బిడ్డను కన్న తరువాత అతనిని జాగ్రత్తగా చూసుకోవడం, అతని కోసం సమయం కేటాయించడం చాలా ముఖ్యం. అయితే రోజంతా మీ కోసం కొంత సమయాన్ని వెచ్చించండి. అందులో మీకు సంతోషాన్ని కలిగించే పనులను మీరు చేయవచ్చు.

మార్పును అంగీకరించండి: తల్లి అయిన తర్వాత మనం అనేక మార్పులకు లోనవుతారని, అందులో శారీరక మార్పులు కూడా ఉంటాయని మనందరికీ తెలుసు. మీరు ఈ మార్పులను ఎంత సంతోషంగా స్వీకరిస్తారో అది మీకు అంత మంచిది. అందువల్ల, మీ ఆలోచనను సానుకూలంగా ఉంచుకోండి. అలాగే మీ మనస్సులోకి ఎలాంటి ప్రతికూల ఆలోచనలు రానివ్వవద్దు. దీనితో పాటు, మీ జీవితంలో వచ్చే మార్పులను నెమ్మదిగా అంగీకరించండి. విశ్రాంతి:

అలాగే విశ్రాంతి కోసం కొంత సమయం కేటాయించండి. ఈ సమయంలో మీరు కూడా కొంత విశ్రాంతి తీసుకోవాలి. పిల్లలు నిద్రపోతున్నప్పుడు మీ పనిని పూర్తి చేయడం గురించి ఆలోచించకుండా, మీరు ఒక చిన్న కునుకు తీసుకుంటే మంచిది. ఈ కాలంలో మీ ఆహారంపై కూడా శ్రద్ధ వహించండి.




# ఇంతకీ వేసవిలో గుడ్లు తినాలా, వద్దా.....?



గుడ్లు మంచి పోషకాహారం. రోజూ గుడ్డును తినడం వల్ల మన శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. గుడ్డు పోషకాలు, ఖనిజాలు, విటమిన్లతో నిండిన బలవర్ధక ఆహారం. అలాంటి గుడ్డును ఎక్కువగా తింటే శరీరంలో వేడి పెరిగి పొట్టకు సంబంధించిన సమస్యలు వస్తాయని కూడా అంటుంటారు. అయితే, ఎండాకాలం వచ్చిందంటే గుడ్లు తినడం మానేయాలి అనుకుంటారు చాలా మంది. గుడ్డు శరీర ఉష్ణోగ్రతను పెంచుతుందని నమ్ముతారు. కాబట్టి, వేసవిలో గుడ్లు తినకూడదని చెబుతారు. కానీ, వేసవిలో గుడ్డు తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. గుడ్డు తీసుకోవడం కారణంగా శరీరంలో వేడి పెరగదు. ఇందులోని సోడియం,. పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఎలక్ట్రోలైట్లు ఉన్నాయి. ఇవి ద్రవ సమతుల్యతను కాపాడుకోవడానికి కీలకమైనవి. వేడి వాతావరణంలో ఇవి తీసుకోవడం వల్ల వేడి పెరగదు. వేసవిలో గుడ్లు తీసుకోవడం వల్ల శరీరం పోషకాహార లోపంతో బాధపడకుండా ఉంటుంది. వాస్తవానికి, గుడ్లలోని విటమిన్ బి12 మరియు కోలిన్ మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే గుడ్లలో ఉండే ఐరన్, జింక్ శరీరంలోని రోగ నిరోధక శక్తిని పటిష్టం చేసి వేసవి వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది. అల్పాహారంగా ఉడికించిన గుడ్డు తినండి. ఉడికించిన గుడ్డు సులభంగా జీర్ణమవుతుంది. ఆమ్లెట్ వేసుకోండి. కానీ తక్కువ నూనె వాడండి. మీరు కూరగాయలు, చీజ్ లేదా చికెన్ వంటి వాటిని యాడ్ చేసుకుని ఆమ్లెట్ వేసుకోవటం వల్ల మీ బ్రేక్‌ఫాస్ట్ మరింత పోషకమైనదిగా తయారు చేసుకోవచ్చు. మీరు తీసుకునే సలాడ్‌లో తరిగిన గుడ్లను వేసుకోవటం వల్ల ప్రోటీన్ పరిమాణం పెరుగుతుంది. రుచిగా మారుతుంది. అయితే, ఇక్కడ గుడ్లను బాగా ఉడికించాలి. లేదా బాగా ఫ్రై చెయ్యాలి.. పచ్చి గుడ్లను తినకూడదు. వాటిలో ఒకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. అది గుడ్డును విషపూరితంగా మార్చే అవకాశం ఉంది. వేసవిలో ఈ బ్యాక్టీరియా బాగా పెరుగుతుంది. అందువల్ల వేసవిలో గుడ్లు తక్కువగా తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. గుడ్డు శరీర ఉష్ణోగ్రతను పెంచుతుందని నమ్ముతారు. కాబట్టి, వేసవిలో గుడ్లు తినకూడదని చెబుతారు. కానీ, వేసవిలో గుడ్డు తింటే ఏమవుతుందో ఇక్కడ తెలుసుకుందాం.. గుడ్డు తీసుకోవడం కారణంగా శరీరంలో వేడి పెరగదు.

# ముల్లంగి వల్ల అందమే కాదు ఆరోగ్యం కూడా...?



మనకు దొరికేటువంటి కాయగూరలలో పలు రకాల దివ్యమైన ఔషధా గుణాలు కూడా పుష్కలంగా ఉంటాయి.. ముఖ్యంగా ముల్లంగి కూడా ఒకటి.. ముల్లంగి తినడానికి చాలామంది ఇష్టపడరు.కానీ ఇందు వల్ల కలిగేటువంటి లాభాలు తెలిస్తే ఖచ్చితంగా తినకుండా ఉండరు.. కిడ్నీలోని రాళ్ళను సైతం తొలగించడానికి ఈ ముల్లంగి చాలా ఉపయోగపడుతుందని వైద్యుల పరిశోధనలో కూడా తెలియజేశారు. కడుపులో లైనింగ్ ను బలోపేతం చేసి పేగును రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది ముల్లంగి..

ముల్లంగిలో విటమిన్ సి అనేది చాలా పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మానికి చాలా ముఖ్యము. చర్మం ఆరోగ్యంగా ఉండడానికి ఇందులో ఉత్పత్తి అయ్యే కొల్లాజెన్ చర్మాన్ని మెరుగుపరుస్తుంది. ముల్లంగి తినడం వల్ల ఎముకలు ఇతరత్రా బంధన కణజాలాలను నిర్మించడానికి కూడా చాలా ఉపయోగపడుతుంది. ముల్లంగిలో ఎక్కువగా పొటాషియం వంటి పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటు సమతుల్యం కూడా చేయడంలో చాలా సహాయపడుతుందట. పొటాషియం ముల్లంగిలో ఎక్కువగా ఉండడం వల్ల రక్తపోటును సమర్థవంతంగా తగ్గిస్తుంది.ముల్లంగిని ఎన్నో రకాలుగా అయినా మనం తినవచ్చు.. ముల్లంగి ఫ్రై.. లేకపోతే సాంబార్లో అయినా వేసుకోవచ్చు ముల్లంగి ఊరుగాయను కూడా చేసుకోవచ్చు..

ముల్లంగిని ఖాళీ కడుపుతో తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులఖో ఉండేటువంటి పీచు పదార్థాలు మలబద్ధక సమస్యను కూడా నివారిస్తాయి.. ముల్లంగిని వారంలో రెండు మూడు రోజులైనా తీసుకుంటే జీర్ణ వ్యవస్థ కూడా పూర్తిగా ఆరోగ్యంగా ఉంటుందట. ముల్లంగి ఆకులు కూడా జీర్ణక్రియ పైన ఎక్కువగా ప్రభావాన్ని చూపించేలా చేస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ముల్లంగి ఉత్తమమైనది. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణమయ్య కార్బోహైడ్రేట్లు కూడా ఎక్కువగా కలిగి ఉంటుంది. చాలా తక్కువ క్యాలరీలు కూడా కలిగి ఉంటుంది.

ముల్లంగి రసం లోకి కాస్త ఉప్పును కలిపి తాగడం వల్ల పైల్స్ సమస్యను కూడా దూరం చేస్తుందట. ఇవే కాకుండా అనేక రకాల ప్రయోజనాలు కూడా ముల్లంగిలో ఉన్నవి.

# రెడ్ బనానా బెనిఫిట్స్ తెలిస్తే వదలరు....!



మనలో సాధారణంగా చాలామంది ఎక్కువగా అరటి పండ్లు అంటే గ్రీన్ లేదా ఎల్లో అరటి పండ్ల ను మాత్రమే చూసి ఉంటారు.. అయితే ఎర్రటి అరటి పండ్లు చాలా అరుదుగా చూస్తూ ఉంటాము.సాధారణ అరటి పండ్లలో కంటే ఇందులో ఎక్కువగా పోషకాలు ఉంటాయని నిపుణులు సైతం వెల్లడిస్తున్నారు.. మన దగ్గర ఎప్పుడు దొరికేటువంటి పండ్లతో పోలిస్తే ఇందులో విటమిన్స్ పోషకాలు కూడా చాలా ఎక్కువగానే ఉంటాయి. అరటి పండ్లు ఆరోగ్యానికి ఆరోగ్యం జీర్ణక్రియకు కూడా దివ్య ఔషధంగా పనిచేస్తాయని తెలుపుతున్నారు..ఎర్రటి అరటి పండ్లు అధికంగా ఫైబర్ కంటెంట్ ఉండడం వల్ల ఒకటి తిన్న కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీంతో సులువుగా బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది.

ఎర్రటి అరటి పండ్లు పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది రక్తపోటును సైతం తగ్గించేస్తుంది.. అలాగే ఇందులో ఉండేటువంటి ఫైబర్ వల్ల ప్రేగు కదలికలు కూడా చాలా మెరుగుపడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఎర్రటి అరటి పండ్లలలో కెరోటినాయిడ్స్ , డోపమైన్, విటమిన్ సి వంటివి పుష్కలంగా ఉండడం వల్ల ఇది క్యాన్సర్ గుండె జబ్బుల భారీ నుంచి చాలామందిని విముక్తి చేస్తుందట. వీటితోపాటు ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను కూడా దూరం చేస్తుందట.ఎర్ర అరటిపండ్లలో బీటా కెరటిన్ చాలా సమృద్ధిగా ఉంటుంది.. రోగ నిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది.. అలాగే బ్యాక్టీరియా వైరస్ ఇతరత్రా హానికరమైన సూక్ష్మజీవులను కూడా మన శరీరంలో లేకుండా చేస్తుందట.

సాధారణ అరటిపండ్లలో ఉండేటువంటి చక్కెర స్థాయిలు ఎర్రటి అరటి పండ్లలో చాలా తక్కువగా లభిస్తాయి. అందుకే షుగర్ పేషెంట్లు కూడా వీటిని తినవచ్చు. అలాగే ఎర్ర అరటి పండులో ఉండేటువంటి విటమిన్ ఏ వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది.ఇందులో కెరోటి నాయిడ్స్ ఉండడంవల్ల.. చర్మం మీద ఏవైనా మచ్చలు వంటివి తొలగిపోతాయి.

# ధనియాలు రాత్రంతా నీళ్లలో నానబెట్టి.... ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే..!



వంటగదిలో ఉండే వివిధ పదార్థాలతో పలు వ్యాధులకు ఉపశమనం పొందవచ్చు. ఉదాహరణకు పసుపు, జీలకర్ర, కొత్తిమీర వంటివి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒక్కో మసాలా దినుసులకు ఒక్కో రకమైన ఔషద గుణాలు ఉంటాయి.వీటిని వండి తిన్నా లేదా పచ్చిగా తిన్నా.. ఏ రూపంలో తీసుకున్న ప్రయోజనకరమే. విపరీతమైన వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అందుకు కొత్తిమీర ఎంతో ఉపయోగపడుతుంది.

ఇది శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. అందుకే వేసవిలో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగినా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జీర్ణ సమస్యలకు కొత్తిమీర బాగా ఉపయోగపడుతుంది. కొత్తిమీర గింజల్లో నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం తీసుకోవడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. ఫలితంగా జీర్ణశక్తి పెరుగుతుంది. కొత్తిమీర గింజలు పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ పోషకాలతో నిండి ఉంటాయి. కొత్తిమీర గింజల్లో విటమిన్ ఎ, సి, కె ఉంటాయి. కొత్తిమీర విత్తనాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. కొత్తిమీర గింజల్లో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. కాబట్టి ప్రతిరోజూ కొత్తిమీర గింజల నీటిని తాగడం వలన వివిధ రకాల ఫ్లూ, అలెర్జీలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందవచ్చు. కొత్తిమీర గింజలు శరీరంలోని హానికరమైన టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. కాబట్టి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నానబెట్టిన నీటిని తాగడం వల్ల శరీరంలోని హానికరమైన టాక్సిన్స్ తొలగిపోతాయి. శరీరం డిటాక్సిఫై అవుతుంది.

చాలా మంది తరచుగా యూరినరీ ఇన్ఫెక్షన్స్‌తో బాధపడుతుంటారు. కొత్తిమీర గింజలు ఇలాంటి వారికి బాగా ఉపయోగపడతాయి. యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కొత్తిమీర గింజల నీటిని రోజూ తీసుకోవడం వల్ల నివారించవచ్చు. కొత్తిమీర గింజల డ్రింక్ ఎలా తయారు చేసుకోవాలంటే.. ముందుగా 1 టీస్పూన్ కొత్తిమీర గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఈ నీటిని తాగాలి. రుచి కోసం కొంచెం చక్కెర లేదా తేనె చేర్చుకోవచ్చు.

# వేసవిలో గ్రీన్ టీ తాగొచ్చా.......?



బరువు తగ్గడానికి వేసవిని ఉత్తమ సమయంగా పరిగణిస్తారు. ఎందుకంటే అధిక చెమట, కొవ్వు ఈ కాలంలో సులభంగా కరిగిపోతుంది. ఈ సీజన్‌లో తేలికైన ఆహారాన్ని తినాలని నిపుణులు సూచిస్తున్నారు. బరువు తగ్గాలనుకునే వారు చాలా విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. బరువు తగ్గాలనుకునే వారు వ్యాయామంపైనే కాకుండా ఆహారంపై కూడా ఎక్కువ దృష్టి పెట్టాలి. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాల్లో ఒకటి గ్రీన్ టీ ముఖ్యమైనది. గ్రీన్ టీ జీవక్రియను పెంచడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే వేసవిలో దీన్ని రెగ్యులర్‌గా తాగాలా.. వద్దా.. అనేది ప్రశ్న చాలా మందిలో ఉంటుంది. గ్రీన్ టీని నిరంతరంగా తాగితే లూజ్ మోషన్స్‌కు దారితీస్తుందని కొందరు భావిస్తారు. ఇక వేసవిలో గ్రీన్ టీని రోజూ తాగాలా.. వద్దా.. అని పదేపదే ఆలోచిస్తుంటారు.

గ్రీన్ టీ ప్రయోజనాలు: బరువు తగ్గాలనుకునే వారికే కాదు.. సాధారణ వ్యక్తులు కూడా గ్రీన్ టీ తాగడం వల్ల ఆరోగ్యంగా కనిపిస్తారు. పొట్టలోని కొవ్వును కరిగించడంలో గ్రీన్ టీ హితోధికంగా ఉపయోగపడుతుంది.

# అందాల శ్రద్ధ విందుతో దాస్ సిద్దు ఫ్రమ్ సికాకుళం



సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమాతో 15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్. అందం విషయంలో చాలా మంది స్టార్ హీరోయిన్స్ ఈమె ముందు దిగదుడుపే అనడంలో సందేహం లేదు. అందాల ఆరబోత చేయడంలో ఈమె ముందు మరెవ్వరు నిలువరు. అయినా కూడా కాలం కలిసి రాలేదు. ఎంతటి అందాల ఆరబోత చేసినా, ఎంతగా కష్టపడ్డా కూడా సినిమాల్లో ఈ అమ్మడికి దక్కుతున్న ఆఫర్లు అరాకొర మాత్రమే. లక్కీగా తన అందం తో, అందాల ఆరబోత ఫోటోలతో ఏకంగా 15 ఏళ్లు ఇండస్ట్రీలో కొనసాగుతూనే వస్తుంది. ఆకట్టుకునే అందంతో పాటు అలరించే ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని మరోసారి నిరూపితం అయ్యింది. హీరోయిన్ పెళ్లికి ముహూర్తం ఫిక్స్ తాజా ఫోటో షూట్ లో అందాల ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్ ఆకట్టుకుంది.

క్లోజప్ లో క్లీవేజ్ షో చేస్తూ వావ్ అనిపించింది. కవ్వించే చూపులతో అదరగొడుతుంది. అందాలను శ్రద్ధగా ఫోటో షూట్ ద్వారా నెటిజన్స్ కు అందించడం ఈ అమ్మడికే సాధ్యం అంటూ మరోసారి ఈ ఫోటోలు నిరూపించాయి అంటూ నెటిజన్స్ మరియు ఈ అమ్మడి అభిమానులు మాట్లాడుకుంటున్నారు. నెట్టింట తెగ సందడి చేస్తున్న ఈ ఫోటోలు చూసి చాలా మంది ఇంతటి అందగత్తెకు రావాల్సిన ఆఫర్లు రావడం లేదు, దక్కాల్సిన గుర్తింపు దక్కడం లేదు

అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్టింట ప్రస్తుతం సందడి చేస్తున్న ఈ ఫోటోలను మీరు ఒక లుక్కేయండి. ఇప్పటికి కూడా ఐటం సాంగ్స్ తో పాటు సినిమాలో కీలక పాత్రలకు మరియు వెబ్ సిరీస్ లకు ఈ అమ్మడిని సంప్రదిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అయితే కొన్ని ప్రాజెక్ట్ లకు మాత్రమే ఈమె ఓకే చెబుతుంది. ఏ సినిమా పడితే అది చేయను అంటోంది.

# కానీ వారంతా హీరోయిన్లు కాదు......!



నందమూరి నట సింహం బాలకృష్ణ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. ఈ మూవీని సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై సూర్య దేవర నాగ వంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రానికి మేకర్స్ ఇప్పటివరకు టైటిల్ ను ఫిక్స్ చేయలేదు.

దానితో ఈ మూవీబాలయ్య కెరియర్ లో 109 వ సినిమాగా రూపొందుతున్న నేపథ్యంలో ఈ మూవీ యొక్క చిత్రీకరణను ఎన్ బి కె 109 అనే వర్కింగ్ టైటిల్ తో యూనిట్ పూర్తి చేస్తూ వస్తుంది. ఈ సినిమా మొదలు అయినప్పుడు ఈ మూవీ లో ఇద్దరు హీరోయిన్ లు ఉండబోతున్నారు అని వార్తలు వచ్చాయి. అలాగే అందులో ఒక హీరోయిన్ గా బాలీవుడ్బ్యూటీఊర్వశి రౌటేలా కనిపించబోతున్నట్లు కూడా రూమర్స్ వచ్చాయి. ఈమె ఈ సినిమా షూటింగ్ లో జాయిన్ కావడంతో ఈమె ఒక హీరోయిన్ గా కన్ఫామ్ అయినట్లు భావించారు. కానీ అసలు ట్విస్ట్ ఏమిటి అంటే ఈమె ఈ సినిమాలో హీరోయిన్ గా కాకుండా పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నట్లు ఈమె ధ్రువీకరించింది. కొన్ని రోజుల క్రితమే ఈ మూవీ లో కాజల్ అగర్వాల్హీరోయిన్ గా కనిపించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. ఇక కొన్ని రోజుల క్రితమే భగవంత్ కేసరి సినిమాలో ఈమె బాలయ్య కి జోడిగా నటించింది. ఆ వెంటనే ఈ బ్యూటీ మరోసారి బాలయ్య సరసన హీరోయిన్ గా కనిపించబోతున్నట్లు వార్తలు వచ్చాయి.

# అనుపమ చేతిలో 5 క్రేజీ మూవీలు...?

మోస్ట్ బ్యూటిఫుల్ నటీమణి అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం అద్భుతమైన క్రేజ్ ఉన్న నటిగా కెరియర్ను కొనసాగిస్తుంది. ఈమె పోయిన సంవత్సరం కార్తికేయ 2 అనే మూవీ తో అదిరిపోయే రేంజ్ విజయాన్ని అందుకుంది. ఈ మూవీ తెలుగు తో పాటు ఇతర భాషల్లో కూడా విడుదల అయ్యి సూపర్ సక్సెస్ కావడంతో ఈ నటి క్రేజ్ ఇండియా వ్యాప్తంగా పెరిగిపోయింది. తాజాగా ఈమె టిల్లు స్క్వేర్ అనే సినిమాలో హీరోయిన్గా నటించింది. ఈ మూవీ కూడా 125 కోట్లకు పైగా కలెక్షన్ లను కొల్లగొట్టడంతో ఈ బ్యూటీ క్రేజ్ మరింతగా పెరిగిపోయింది. దానితో ఈమెకు వరుస సినిమా అవకాశాలు దక్కుతున్నాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో ఏకంగా ఐదు సినిమాలు ఉన్నాయి. ఆ సినిమాలు ఏవి అనే విషయాలను తెలుసుకుందాం. ఈమె ప్రస్తుతం హనుమాన్ సినిమాతో దర్శకుడుగా సూపర్ క్రేజ్ ను సంపాదించుకున్న ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఆక్టోపస్ అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ తో పాటు సినిమా బండి దర్శకుడి దర్శకత్వంలో రూపొందుతున్న పరదా అనే సినిమాలో కూడా నటిస్తోంది.



# అదితి ఇంట్రెస్టింగ్ కామెంట్స్?



సోషల్ మీడియాలో సినీ సెలబ్రిటీలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఇలా సెలబ్రిటీల ప్రొఫెషనల్ లైఫ్ గురించి ఎలాగో అందరికీ తెలిసే ఉంటుంది.అందుకే పర్సనల్ విషయాలను తెలుసుకునేందుకు ఎప్పుడు సినీ సెలబ్రిటీలు ఎంతో ఆసక్తిని కనపరుస్తూ ఉంటారు అని చెప్పాలి. ఈ క్రమంలోనే హీరో హీరోయిన్ల ప్రేమ పెళ్లి వ్యవహారాలు ఎప్పుడు ఇంటర్నెట్లో వైరల్ గా మారిపోతూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. అయితే ఎంత వద్దనుకున్న ఎంత రహస్యంగా ఉంచాలి అనుకున్న కొన్ని కొన్ని సార్లు సెలబ్రెటీల ప్రేమయనాలు మీడియా కంటకు చిక్కుతూ ఇంటర్నెట్లో వైరల్ గా మారిపోతూ ఉంటాయి అని చెప్పాలి. ఇలా గత కొంతకాలం నుంచి సౌత్ ఇండస్ట్రీలో తమ ప్రేమాయణంతో హాట్ టాపిక్ గా మారిపోయిన సెలబ్రిటీ జంటలలో అదితి రావు హైదరి, హీరో సిద్ధార్త్ కూడా ఒకరు. వీరిద్దరూ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కిన మహాసముద్రం అనే మూవీలో కలిసి నటించారు. అయితే ఈ మూవీ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. దీంతో వీరిద్దరూ ఏకంగా చట్టపట్టలేసుకుని తిరగడం మొదలుపెట్టారు. అయితే తమ మధ్య ప్రేమ ఉంది అనే విషయాన్ని మాత్రం ఎక్కడా అఫీషియల్ గా చెప్పలేదు. కానీ వీరి వ్యవహార శైలి చూసి వీరిద్దరి మధ్య ఏదో నడుస్తుంది అని అందరూ ఫిక్స్ అయిపోయారు. అయితే సినీ నటులు సిద్ధార్థ్, అదితి రావు హైదరి గత నెలలో నిశ్చితార్థం చేసుకున్నారు అన్న విషయం తెలిసిందే. ఎవరికీ తెలియకుండా ఓ గుడిలో ఇలా నిశ్చితార్థం చేసుకుని అందరికీ షాక్ ఇచ్చారు. అయితే ఇక నిశ్చితార్థం తర్వాత అఫీషియల్ ప్రకటన చేసి తమ బంధం గురించి ప్రేమ గురించి ఆసక్తికర విషయాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంటున్నారు.

# రానా దగ్గుబాటి ముఖ్యమంత్రిగా నటించిన రెండు సినిమాలు....!



తెలుగు చిత్ర పరిశ్రమలో రాజకీయ నేపథ్యం వున్న సినిమాలు ఎన్నో వచ్చాయి. అందులో ముఖ్యమంత్రి పాత్ర వేసిన నటులు చాలా తక్కువ.

ఆలా వేసినవాళ్లలో రానా దగ్గుబాటి ఒకరు. అతను చేసిన రెండు సినిమాలు 'లీడర్', 'నేనే రాజు నేనే మంత్రి'లో రానా ముఖ్యమంత్రి పాత్రలో కనపడతారు. ఈ రెండు సినిమాల కథలు రాజకీయ నేపథ్యంలో తీసి అందులో ఒకటి అవినీతి డబ్బును బయటకి తీయడానికి ఒకటి, ఓటు విలువ చాటి చెప్పే సినిమా ఇంకోటి, ఇలా ఈ రెండూ ఆలోచింపచేసేవిగా తీశారు. మొదటిది శేఖర్ కమ్ముల దర్శకుడు అయితే, రెండో సినిమాకి తేజ దర్శకుడు. ఈ రెండు సినిమాలు విజయం సాధించాయి, రానాని నటుడిగా తీర్చిదిద్దాయి.

ప్రముఖ నిర్మాత సురేష్ బాబు కుమారుడు రానా దగ్గుబాటి మొదటి సినిమా 'లీడర్'. దీనికి దర్శకుడు శేఖర్ కమ్ముల.

# స్నేహం, జీవితానికి ప్రతిబింబం....!




ప్రతిబింబంహీరో సత్యదేవ్ నటించిన చిత్రం 'కృష్ణమ్మ'. దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియే షన్స్ పతాకంపై కృష్ణ కొమ్మల పాటి ఈ మూవీని నిర్మించారు. వి.వి.గోపాలకృష్ణ దర్శకత్వం వహించారు. ఎన్నో సక్సెస్ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ సినిమాను ఈనెల 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నాయి. ఈ సందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో ముచ్చటించారు.

'విజయవాడ అంటే పాలిటిక్స్, రౌడీయిజం అని చెప్తారు. కానీ అది కాదు అని చెప్పే కథే ఈ కృష్ణమ్మ. ఇది ముఖ్యంగా ముగ్గురు స్నేహితుల కథ. వాళ్ళ చిన్న జీవితాలు, వాళ్ళకి ఒక మంచి ఫ్యామిలీ ఉండాలి అనుకునే ముగ్గురు ఫ్రెండ్స్. కానీ అలాంటి డ్రీమ్ చెడగొడితే వీళ్ళు ఏం చేశారు అనేదే ఈ సినిమా. దీంట్లో రౌడీయిజం, పాలిటిక్స్ ఏం ఉండవు. కథ మెయిన్ లైఫ్ గురించే ఉంటుంది. అయితే సందర్భానికి తగ్గట్టు హీరో బాధ నుంచి వచ్చే రివేంజ్లో యాక్షన్ సీక్వెన్స్ వస్తాయి.

# ఇద్దరు మహిళల మధ్య రొమాన్స్..

## ఎంతో ఎగ్జైట్ అయ్యానన్న సోనాక్షి సిన్హా



సంజయ్ లీలా బన్సాలీ బాలీవుడ్ లో డాబా దర్శకుడు ఆయన.. ఆయన చేసిన సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. అలాగే భారీ కలెక్షన్స్ కూడా సొంతం చేసుకున్నాయి ఆయన సినిమాలు. ఎన్నో విజయవంతమైన సినిమాలను తెరకెక్కించిన సంజయ్ లీల బన్సాలి.. రీసెంట్ గా ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. హీరమండి అనే టైటిల్ తో సంజయ్ లీల బన్సాలి ఓ వెబ్ సిరీస్ ను తెరకెక్కించారు. ఈ సిరీస్ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ ఈ సిరీస్ ను స్ట్రీమింగ్ చేస్తుంది. ఈ వెబ్ సిరీస్ కు విశేషమైన స్పందన వస్తుంది. ఇదిలా ఉంటే ఈ సిరీస్లో నటించిన ఆర్టిస్టులకు మంచి ప్రశంసలు దక్కాయి. సోనాక్షి సిన్హా నటనకు మంచి మార్కులు పడ్డాయి. స్వతంత్రం సాధించాక ముందు జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు.. ఈ సిరీస్ లో ఇద్దరు మహిళలు రొమాన్స్ చేసే సన్నివేశం ఉంది. దీన్ని ఎలా మేనేజ్ చేశారన్న ప్రశ్నకు సోనాక్షి ఆసక్తికర కామెంట్స్ చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'మొదట్లో, భన్సాలీ నాకు పాత్ర గురించి వివరించాడు. ఆ విషయాన్ని హీరమండి గురించి ఓపెన్గా చెప్పారు. కథ విని నేను చాలా ఎగ్జైట్ అయ్యాను అన్నది సోనాక్షి. మా సిరీస్లో ఫరీదాన్ అనే పాత్ర చేశాను.

# ఆ గ్లామర్ తో ఎవరి కోసం వెయిటింగ్ దివి?


బిగ్ బాస్ బ్యూటీ దివి అందం గురించి ఎవరు ఎంత వర్ణించినా తక్కువే. గ్లామర్ ను ఆమె వడ్డించే తీరు ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. టాలీవుడ్ సినిమాల్లో చిన్న చిన్న క్యారెక్టర్లు చేస్తూ గుర్తింపు పొందింది దివి. అలా వచ్చిన క్రేజ్ తోనే బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లి మంచి గుర్తింపు తెచ్చుకుంది. హౌస్ లో తన అందం, ఆట తీరుతో తెలుగు సినీ ప్రియులకు మరింత దగ్గరైంది. ప్రస్తుతం ఈ అమ్మడు టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. హీరోయిన్ పెళ్లికి ముహూర్తం ఫిక్స్ ఇప్పుడిప్పుడే దివికి సినిమా అవకాశాలు బాగా వస్తున్నాయి. మంచి ఆఫర్ వస్తే, సినిమా కథ నచ్చితే ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోకుండా యాక్ట్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. దివి చివరిగా లంబసింగి అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో హీరోయిన్ గా నటించి మెప్పించింది. ఓవైపు సినిమాలు, షోలు, డ్యాన్స్ వీడియోలు చేస్తూనే.. మరోవైపు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ పిక్స్ ను పోస్ట్ చేస్తూ.. కుర్రకారు మతులు పోగొడుతుంటోంది. తన పర్సనల్ లైఫ్ తో పాటు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన అప్డేట్లను షేర్ చేస్తుంటోంది. ఒంపు సొంపులతో.. అదిరిపోయే స్ట్రక్చర్ తో కుర్రాళ్ల కళ్లను తన వైపు తిప్పుకుంటోంది ఈ అమ్మడు. తాజాగా దివి షేర్ చేసిన కొత్త ఫోటోలు నెట్టింట సెగలు రేపుతున్నాయి. పర్ఫెక్ట్ హీరోయిన్ మెటీరియల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. లంగా వోణీలో అచ్చ తెలుగమ్మాయిలా రెడీ అయింది దివి. మట్టి గాజులు వేసుకుని.. సింపుల్ గా హొయలు ఒలికించింది. ఈ మధ్య ఇలా కూడా పిలుస్తున్నారంటూ క్రేజీగా క్యాప్షన్ ఇచ్చింది. బాల్కనీలో కూర్చుని అందాలు ఆరబోసింది. రకరకాల పోజులతో సందడి చేసింది. నడుము చూపిస్తూ హీట్ పుట్టించింది. పైటను కప్పుకుంటూ కొంటెగా పోజులిచ్చింది. వయ్యారంగా నిల్చుని ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. అందానికి ఇమేజ్ తానే అనేలా అదరగొట్టింది. ఇక కొత్త పిక్స్ లో దివి నేచురల్ గా, ఎంతో అందంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ, షేర్లు చేస్తూ దివి ఫోటోలు నెట్టింట ఫుల్ వైరల్ అయ్యేలా చేస్తున్నారు. ముద్దుగుమ్మ అందాల విందుకు అల్లాడిపోతున్నట్లు చెబుతున్నారు. ఏమా అందం దివి అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.



మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా దివి పిక్స్ ఉన్నాయని రచ్చరచ్చ చేస్తున్నారు. మరి దివి పిక్స్ ను మీరు చూశారా?

అదిరిపోయే స్ట్రక్చర్ తో కుర్రాళ్ల కళ్లను తన వైపు తిప్పుకుంటోంది ఈ అమ్మడు. తాజాగా దివి షేర్ చేసిన కొత్త ఫోటోలు నెట్టింట సెగలు రేపుతున్నాయి. పర్ఫెక్ట్ హీరోయిన్ మెటీరియల్ అంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

# దేశంలో పెరుగుతున్న ఘోస్ట్ మాల్స్.....



దేశంలో కొనుగోలుదారుల అభిరుచులు మారిపోతున్నాయి. ఎక్కువ మంది ఆన్‌లైన్‌పై ఆధారపడి షాపింగ్ చేస్తున్నారు. లేదంటే మెరుగైన షాపింగ్ అనుభూతి కోసం పెద్ద పెద్ద మాల్స్‌కు కుటుంబాలతో కలిసి వెళ్లి షాపింగ్ చేస్తున్నారు. దీంతో చిన్నచిన్న షాపింగ్ మాల్స్ గిరాకీ తగ్గుతోంది. దీంతో ఇవి ఘోస్ట్ మాల్స్‌గా మారిపోతున్నాయి.

సాధారణంగా ఉన్న మాల్ ప్రాపర్టీలో 40 శాతం ఖాళీగా ఉంటే వాటిని ఘోస్ట్ మాల్స్‌గా వ్యవహరిస్తారు. దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ఇలాంటి మాల్స్ 2022లో 57 ఉంటే, 2023 నాటికి 64కు పెరిగాయని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఈ సంస్థ థింక్ ఇండియా థింక్ రిటైల్ 2024 పేరుతో ఒక నివేదిక విడుదల చేసింది.

29 నగరాల్లో 58 హైస్ట్రీట్స్, 340 షాపింగ్ సెంటర్లను పరిశీలించాక నైట్ ఫ్రాంక్ ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా గత సంవత్సరం 64 ఘోస్ట్ మాల్స్ వల్ల 13.3 మిలియన్ చదరపు అడుగుల లీజు స్థలం నిరుపయోగంగా మారినటలు నైట్ ఫ్రాంక్ పేర్కొంది. 2022తో పోలిస్తే ఇది 58 శాతం పెరిగినట్లు తెలిపింది. ఢిల్లి రాజధాని ప్రాంతంలో అత్యధికంగా ఘోస్ట్ మాల్స్ ఉన్నాయని వెల్లడించింది. ఢిల్లి తరువాత ముంబై, బెంగళూర్ ఉన్నాయి. హైదరాబాద్‌లో 19 శాతం ఘోస్ట్ మాల్స్ తగ్గినట్లు నైట్ ఫ్రాంక్ తన నివేదికలో తెలిపింది. దేశవ్యాప్త ట్రెండ్‌ను పరిశీలించినప్పుడు లక్ష చదరపు అడుగుల లీజు స్థలం కలిగిన చిన్న చిన్న మాల్స్‌లో వేకెన్సీరేటు 36 శాతంగా ఉంది. 5 లక్షల కంటే ఎక్కువ చదరపు అడుగులు కలిగిన పెద్ద షాపింగ్ మాల్స్‌లో వేకెన్సీ రేటు 5 శాతం మాత్రమేనని పేర్కొంది. మిడ్ లెవల్ షాపింగ్ మాల్స్ వేకెన్సీ రేటు 15.5 శాతంగా ఉందని వెల్లడించింది.

ఘోస్ట్ మాల్స్ వల్ల రిటైల్ సెక్టార్‌కు 6,700 కోట్ల మేర నష్టం వచ్చిందని నైట్ ఫ్రాంక్ ఇండియా పేర్కొంది. చిన్న మాల్స్‌కు పెద్దగా ఆదరణ లేకపోవడంతో ప్రాపర్టీ ఓనర్స్‌కు సవాల్‌గా మారిందని, అద్దెదారులను ఆకర్షించడంలో వారు విఫలమవుతున్నారని తెలిపింది. గ్రేడ్ ఏ మాల్స్ వినియోగదారులతో కిటకిటలాడుతుండగా, గ్రేడ్ సి మాల్స్ ఘోస్ట్ సెంటర్లుగా మారుతున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బాలాజీ చెప్పారు. కొన్ని చిన్న చిన్న మాల్స్ మూతపడుతున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా డైరెక్టర్ గులాం జియా చెప్పారు. వినియోగదారుల అభిరుచి, మార్కెట్ పరిస్థితులకు అనుగుణగా రిటైల్ స్పేస్‌ను డెవలప్ చేయాల్సిన అవసరం ఉందని నై ట్ ఫ్రాంక్ నివేదిక అభిప్రాయపడింది.

# టాటా నుంచి కొత్త సీఎన్‌జీ కారు..



ప్రముఖ కంపెనీ టాటా నుంచి విడుదలైన ఎస్‌యూవీలలో నెక్సాన్ ఒకటి. ఈ కారుకు మార్కెట్ లో మంచి ఆదరణ లభించింది. అమ్మకాలలో కూడా ముందుకు దూసుకుపోయింది. ఇప్పుడు ఈ కారును సీఎన్ జీ వెర్షన్ లో తీసుకువచ్చేందుకు కంపెనీ సన్నాహాలు చేస్తుంది. ఎప్పుడు విడుదల చేస్తుందనే విషయంపై స్పష్టత లేనప్పటికీ ఈ విషయం మార్కెట్ ను ఊపేస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం నెక్సాన్ సీఎన్‌జీ వెర్షన్ విడుదలకు కొన్నినెలల సమయం పడుతుంది. మారుతీ బ్రెజ్జాతో ఈ టాటా కారు పోటీపడుతుందని భావిస్తున్నారు. 2024లో కారును విడుదల చేయడానికి టాటా మోటార్స్ పనిచేస్తోంది.

ఇప్పటికే హ్యారియర్, సఫారీ ఎస్ యూవీల కొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌లను మార్కెట్ కు పరిచయం చేసింది. ఇక నెక్సాన్ సీఎన్ జీ వెర్షన్ ను విడుదల చేసేందుకు సన్నద్ధమైందని తెలుస్తోంది. ఇటీవల ఈ కారును అనేక సార్లు పరీక్షించారు. గత సంవత్సరం జరిగిన ఆటో ఎక్స్‌పో మోటార్ షోలో కూడా ప్రదర్శించారు. దీంతో నెక్సాన్ త్వరలోనే విడుదల కానుందని భావిస్తున్నారు. రాబోయే నెలల్లో తేదీ నిర్ణయించి ఉంటారని అంచనా వేస్తున్నారు. 5 స్టార్ జీఎన్ సీఏపీ రేటెడ్ నెక్సాన్ కారు భారతీయ మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న సబ్-4 మీటర్ ఎస్ యూవీగా చెప్పవచ్చు. హ్యుందాయ్ వెన్యూ, మారుతీ సుజుకి బ్రెజ్జా వంటి కార్లకు పోటీగా ఉంది.

ప్రస్తుతం నెక్సాన్ కారును వివిధ ఇంధన రకాలు, ప్రసార ఎంపికలలో విక్రయిస్తున్నారు. దీనిలో 6-స్పీడ్ ఎంటీ, 7 స్పీడ్ డీసీఏ, 6 స్పీడ్ ఏఎమ్టీ, 5 స్పీడ్ ఎంటీ వరకూ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లు ఉన్నాయి. అలాగే పెట్రోలు, డీజిల్, ఎలక్ట్రిక్ వెర్షన్ లో కొనుగోలు చేయవచ్చు. ప్రస్తుతం ఈ కారు ధర (ఐసీఈ) రూ. 8.14 లక్షల (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ) నుంచి రూ. 15.80 లక్షల (ఎక్స్ షోరూమ్, ఢిల్లీ) వరకు ఉంది. అలాగే సీఎన్ జీ కారు 9.50 లక్షల నుంచి 10.50 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ ఉంటుందని అంచనా వేస్తున్నారు. టాటా నెక్సాన్ అంతర్గత లేఅవుట్ స్థిరంగా ఉంటుంది. 10.25 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, టచ్ స్క్రీన్ సిస్టమ్, వైర్‌లెస్ స్మార్ట్‌ఫోన్ ఛార్జర్, రెండు స్పోక్ స్టీరింగ్ వీల్‌పై ఇల్యూమినేటెడ్ టాటా లోగో, ఏసీ కంట్రోల్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, సన్‌రూఫ్ వంటివి ఉంటాయని భావిస్తున్నారు. నెక్సాన్ సీఎన్ జీ 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ప్రస్తుతం ఉన్న పెట్రోల్ వెర్షన్ లో నెక్సాన్ 118 హెచ్పీ శక్తిని, 170 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. అయితే సీఎన్జీ వెర్షన్ లో అవుట్‌పుట్ కొద్దిగా తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఇది ట్విన్ సిలిండర్ సీఎన్ జీ ట్యాంక్‌తో కూడా వస్తుంది.

# ఆస్ట్రేలియాలో చదువులు మరింత భారం...!



ఆస్ట్రేలియాకు ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వీసా కోఐసం దరఖాస్తు చేసుకునే విదేశీ విద్యార్థుల కనీస బ్యాంక్ బాలెన్స్ మొత్తాన్ని 3,430 డాలర్ల నుంచి 29,710 ఆస్ట్రేలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది మన కరెన్సీలో 16,35,000 రూపాయలకు సమానం. ఈ నిబంధన మే 10 నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. గడిచిన ఏడు నెలల్లోనే విద్యార్థుల బ్యాంక్ బ్యాలెన్స్‌ను పెంచడం ఇది రెండోసారి. ఈ నిర్ణయం మూలంగా భారత విద్యార్థులపై భారం పడనుంది. దేశంలోకి వలసను నిరోధించేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకుంటున్న పలు చర్యల్లో ఇది ఒకటి.

ఆస్ట్రేలియాలో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులు అక్కడ సంవత్సర కాలం పాటు నివాసం ఉండేందుకు అవసరమైన ఖర్చుల మొత్తాన్ని బ్యాంక్ బ్యాలెన్స్‌గా చూపించాల్సి ఉంటుంది. వీసా డిపాజిట్ కనీస పరిమితి 21,041 ఆస్ట్రేలియా డాలర్లుగా ఉండేది. గత సంవత్సరం అక్టోబర్‌లో ఈ పరిమితిని 24,505 ఆస్ట్రేలియా డాలర్లకు పెంచారు. తాజాగా దీన్ని 29,710 ఆస్ట్రేలియా డాలర్లకు పెంచారు.

ఇది 19,576 అమెరికన్ డాలర్లతో సమానం. కోవిడ్ తరువాత ఆస్ట్రేలియాకు వలసలు ఎక్కువయ్యాయి. ఫలితంగా అద్దె ఖర్చులు భారీగా పెరిగాయి. పెరుగుతున్న విద్యార్థుల వలసలు, మోసపూరిత దరఖాస్తులను నిరోధించేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ చర్యల్లో భాగంగా విద్యార్థి వీసాలపై కఠిన నిబంధనలు విధిస్తోంది.

# మీకు ఆ మ్యూచువల్ ఫండ్ గురించి తెలుసా......?



భారతీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ ఇటీవలి కాలంలో అనేక ఆసక్తికరమైన ట్రెండ్స్ కారణం అవుతుంది. అయితే మ్యూచువల్ ఫండ్స్‌లో ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్స్ ఎలాంటి మార్కెట్ అస్థిరతలకు లోను కాకుండా స్థిరంగా ఉన్నాయి. ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్స్ ఒక రకమైన మ్యూచువల్ ఫండ్. ఇది పెద్ద, మధ్య, చిన్న అన్ని మార్కెట్ క్యాపిటలైజేషన్‌ల కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ అనేది పబ్లిక్‌గా వర్తకం చేసిన కంపెనీ మొత్తం మార్కెట్ విలువను సూచిస్తుంది. ఇది తప్పనిసరిగా కంపెనీ మొత్తం విలువపై పెట్టుబడిదారుడి అవగాహనను ప్రతిబింబిస్తుంది. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లో పెట్టుబడికి కూడా సరైన అవగాహన అవసరం. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్ "ఫ్లెక్సీ-క్యాప్" అనే పదం ఫండ్ మేనేజర్‌కు సంబంధించిన పెట్టుబడి విధానంలో సౌలభ్యాన్ని సూచిస్తుంది.

మార్కెట్ పరిస్థితులు, మదింపు స్థాయిలు, వృద్ధి అవకాశాల అంచనా ఆధారంగా వివిధ మార్కెట్ విభాగాలలో ఆస్తులను డైనమిక్‌గా కేటాయించడానికి వీలు కల్పిస్తుంది.

# సంపన్నులున్న సిటీల జాబితాలో మూడు భారతీయ నగరాలు..!

అత్యంత కోటీశ్వరులున్న నగరాల జాబితాలో భారతీయ నగరాలకు సైతం దక్కింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ నగరాల్లోని కోటీశ్వరుల సంఖ్యతో పాటు సంపద విలువపై ప్రముఖ ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ తాజాగా సర్వే చేపట్టింది. అధ్యయన వివరాలతో కోటీశ్వరులు, అపరకుబేరులుంటున్న ప్రముఖ 50 నగరాల పేర్లను విడుదల చేసింది. ఈ జాబితాలో అమెరికాకు చెందిన 11 నగరాలున్నాయి.

ఈ జాబితాలో ఢిల్లీ, ముంబయి, బెంగళూరు నగరాలకు స్థానం దక్కింది. నగరాల జాబితాలో న్యూయార్క్ సిటీ తొలిస్థానంలో నిలిచింది. ఈ నగరంలో 3,49,500 మంది కుబేరులు నివస్తిన్నట్లుగా హెన్లీ పార్ట్‌నర్స్ నివేదిక పేర్కొంది. గత పదేళ్లతో కోటీశ్వరుల సంఖ్య 48 శాతం పెరిగింది.

న్యూయార్క్ నగరంలోని ప్రతి 24 మందిలో ఒకరు కోటీశ్వరులున్నారు. 2013లో ప్రతి 36 మందిలో ఒకరు మాత్రమే సంపన్నులుండేవారు. ఈ జాబితాలో భారత్‌లోని ముంబయి, ఢిల్లీ నగరాలకు చోటుదక్కింది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి నగరంలో 58,800 మంది కోటీశ్వరులున్నారు.




# కుటుంబాల పొదుపులో కుదుపు 2022-23లో ఐదేళ్ల కనిష్టానికి పతనం



దేశంలో అధిక ధరలతో కుటుంబాల పొదుపు కుంటుపడింది. పైగా అప్పుల భారం పెరిగింది. కేవలం మూడేళ్లలోనే ప్రజల నికర పొదుపులో ఏకంగా రూ. 9 లక్షల కోట్లు పతనమయ్యింది. 202021లో దేశంలోని కుటుంబాల పొదుపు రూ. 23.29 లక్షల కోట్లుగా నమోదయ్యింది. ఇది 2021-22లో రూ. 17.12 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. 202223లో ఏకంగా రూ. 14.16 లక్షల కోట్లకు క్షీణించింది. దీంతో గడిచిన మూడేళ్లలో పొదుపు పెరగక పోగా.. ఏకంగా నికరంగా రూ. 9లక్షల కోట్లు పతనమయ్యింది.

ఐదేళ్ల కనిష్టానికి పొదుపు సామర్థ్యం పడిపోయినట్లు కేంద్ర గణంకాల మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన జాతీయ పద్దు గణాంకాలు-2024 వివరాలు స్పష్టం చేస్తున్నాయి. 2020-21తో పోల్చితే 2022-23లో కుటుంబాల రుణ భారం కూడా రెట్టింపు అయ్యింది. 2020-21లో రూ. 6.05 లక్షల కోట్లుగా ఉండగా.. 2021-22లో రూ. 7.69 లక్షల కోట్లకు, 2022-23లో రూ. 11.88 లక్షల కోట్లకు ఎగిసింది. ఆర్థిక సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల ద్వారా తీసుకున్న రుణాలు కూడా పెరిగాయి. ఈ అప్పులు 2020-21లో రూ. 93,723 కోట్లుగా ఉండగా.. 2021-22లో మాత్రం రూ. 1.92 లక్షల కోట్లుగా.. 2022-23లో ఏకంగా రూ. 3.33 లక్షల కోట్లను చేరాయి. ఎంఎఫ్‌ల్లో మాత్రం కొంత పొదుపు పెరిగింది.

# దేశంలో ఏటేటా పడిపోతున్న హౌస్‌హోల్డ్ సేవింగ్స్ 2022-23లో రూ. 14.16 లక్షల కోట్లకే పరిమితం



**న్యూఢిల్లీ :** దేశంలో గృహస్తుల పొదుపు మందగించింది. 2020-21 ఆర్థిక సంవత్సరం తర్వాతి నుంచి ఏటా క్షీణిస్తూనే ఉండటం గమనార్హం. ఈ క్రమంలోనే 2022-23లో రూ. 14.16 లక్షల కోట్లకే నికర సేవింగ్స్ పరిమితమైయ్యాయి. 2020-21లో గరిష్ఠంగా రూ. 23.29 లక్షల కోట్లుగా ఉన్నది. దీంతో నాటితో పోల్చితే రూ. 9.13 లక్షల కోట్లు క్షీణించినైట్టెంది. 2021-22లోనూ రూ. 17.12 లక్షల కోట్లకు దిగజారగా.. అప్పటితో చూసినా ఐదేండ్ల కనిష్ఠానికి పతనమైనట్టు తేలింది. ఈ మేరకు కేంద్ర గణాంకాలు, కార్యాచరణ అమలు మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన జాతీయ పద్దు గణాంకాలు-2024 వివరాలు చెప్తున్నాయి. ఇక 2017-18లో దేశీయ నెట్ హౌస్‌హోల్డ్ సేవింగ్స్ తక్కువగా రూ. 13.05 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే 2018-19 లో రూ. 14.92 లక్షల కోట్లకు, 2019-20లో రూ. 15.49 లక్షల కోట్లకు పెరిగాయి.

# చివరి గంటలు ప్రచారంతో హోరెత్తుతున్న ప్రాంతాలు



**హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి మిగిలింది ఇక కొన్ని గంటలే..? ఈ నెల 13వ తేదీన లోక్‌సభ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచా రం 11వ తేదీ సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. ఈ గంటల వ్యవధిలో అన్ని పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామం, పట్టణం మైకులతో హోరెత్తుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు వివిధ వాహనాలను ఏర్పాటు చేసుకొని డీజే మోతలతో వివిధ రకాల పాటలను ప్రచారం చేస్తున్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో తిరుగుతూ ప్రజలకు పాటల ద్వారా అభివృద్ధిని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూడు ప్రధాన పార్టీలు బహిరంగ సభలు, రోడ్ షోలతో హోరెత్తిస్తున్నాయి. ఆయా పార్టీల నాయకత్వం రోజుకు రెండేసి నియోజకవర్గాలను చుట్టేస్తూ బలమైన వర్గాలే లక్ష్యంగా హామీలు గుప్పిస్తున్నాయి. మరోపక్క గడువులోగా అధిష్టాన పెద్దలతో బహిరంగ సభల నిర్వహణ ద్వారా ఓటర్లను తమ వైపు తిప్పుకొనే వ్యూహాలను అన్ని పార్టీలు అమలు చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బి జెపి, బిఆర్ఎస్ అధినేతలు అన్ని జిల్లాలో పర్యటిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేయగా, గడువు దగ్గర పడుతుండటంతో ప్ర ధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. ఉ దయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకూ నిత్యం సమావేశాలతో బిజీబిజీగా ఉంటున్నారు. నిత్యం ఓటర్లను కలవడానికి అభ్యర్థులు ఉదయం నుంచే తిరుగుతున్నారు. ఎండలు మండుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలు, పట్టణాల్లో ద్వితీయ శ్రేణి నాయకులతో ప్రచారం చేయిస్తున్నారు. అలాగే రాత్రి సమయాల్లో మున్సిపాలిటీల్లో ని ప్రధాన కూడళ్లలో కార్నర్ మీటింగ్‌లు పెడుతూ అభ్యర్థు లు ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రధాని నరేంద్రమోడీ, సిఎం రేవంత్‌రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్ వారివారి పార్టీలఅభ్యర్థులకు మద్ధతుగాపలుసార్లు ప్రచారం నిర్వహించారు. సమయం దగ్గరపడిన కొద్ది అభ్యర్థులందరూ ప్రజాక్షేత్రంలోనే ఉంటున్నారు. పలు నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం ప్రచారంలో పాల్గొనడం విశేషం. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి తమకు మద్ధతు ఇవ్వాలని వారు కోరుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గతంలో వారు చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పార్టీ ఈ నాలుగు నెలల్లో అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బిజెపి అభ్యర్థి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రతి పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేయడంతోపాటు, తమకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తుండడం విశేషం. ఒకరిని మించి ఒకరు ప్రచారం చేస్తూ ప్రతి నిమిషం ప్రజల్లోనే గడుపుతూ అభ్యర్థులు ప్రజా క్షేత్రంలో ఉంటున్నారు. ఎండలతో ఉష్ణోగ్రతలు పెరిగి సభలు, ప్రచార కార్యక్రమాలకు ఇబ్బందిగా మారడంతో సభలు, సమావేశాలకు జనసమీకరణ, నిర్వహణ అభ్యర్థులకు కష్టతరంగా మారింది. ఇన్ని రోజులుగా ఉదయం వేళల్లో ప్రాంగణాల్లో సభలను అభ్యర్థులు నిర్వహించుకుంటూ వచ్చారు. ప్రచారానికి గడువు దగ్గర పడుతుండటంతో సాయంత్రం రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. చీకటి పడ్డాక ప్రచార సమయం ముగిసే వరకు అభ్యర్థులు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. గడువు దగ్గరపడే కొద్దీ ఎండను దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే రోజువారి ప్రణాళిక మేరకు ఆయా గ్రామాలకు వెళ్లి ఉ పాధి కూలీలు, రైతులను కలుస్తున్నారు. ఓటర్లపై ప్రభావం చూపే అంశాలపై దృష్టి పెట్టాయి. బలాన్ని పెంచుకొనే క్రమంలో ఇతర పార్టీల్లో అసంతృప్తులకు గాలం వేస్తూ చేరికలను ప్రోత్సహిస్తున్నాయి. బలమైన సామాజికవర్గాల్లో పెద్ద మనుషులను మూడు పార్టీల అభ్యర్థులు కలుస్తూ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# వన్ మ్యాన్ ఆర్మీ




**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి.. ఇంట్రడక్షన్ అవసరం లేని వ్యక్తి. కాకలు తీరిన కేసీఆర్‌ను మట్టికరిపించి తెలంగాణ పాలన పగ్గాలు అందుకున్న నేత. ఇప్పుడు తన ఫోకస్ బీజేపీపై పెట్టారు. నేషనల్ వైడ్‌గా ఇప్పటికే తన ఇంపాక్ట్‌ను చూపిస్తున్నారు. రిజర్వేషన్ల అంశంతో ఏకంగా ప్రధాని మోడీనే దిగొచ్చేలా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. నిజానికి రేవంత్ రెడ్డి విపక్షంలో ఉన్నప్పుడే అప్పుడు అధికార పార్టీగా బీఆర్ఎస్‌ను నేలకు దించారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు.. అందులోనూ పీసీసీ చీఫ్ కూడా ఆయనే.. మరి ఆయన ఆధ్వర్యంలో జరుగబోయే లోక్‌సభ ఎన్నికలు అంటే మాములుగా ఉండదు కదా.. ప్రస్తుతం అదే జరుగుతుంది.. పక్కా వ్యూహంతో ఆయన ఎన్నికల్లో ముందుకు వెళు తున్నారు. బీజేపీ వైఫల్యాలలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అవుతున్నారు. దానికి బెస్ట్ ఎగ్జాంపుల్ గాడిద గుడ్డు కాన్సెప్ట్..విన్నారుగా.. కాస్త ఫన్నీగా ఉన్నా.. తాను ఏం చెప్పాలనుకుంటున్నారో ప్రజల్లోకి ఈజీగా తీసుకెళ్లే వ్యూహం ఇది. గాడిద గుడ్డు పెడుతుందా? పెట్టదు కదా.. ఇదేంత నిజమో.. బీజేపీకి తెలంగాణను అభివృద్ధి చేసింది కూడా అంతే నిజం అంటున్నారు రేవంత్..ఇక మరికొన్ని విషయాల్లో సూటిగా నేరుగా.. కుండబద్ధలు కొట్టేస్తున్నారు రేవంత్ రెడ్డి. దీనికి బెస్ట్ ఎగ్జాంపుల్ రిజర్వేషన్ల అంశం. నిజానికి కాంగ్రెస్ కేంద్ర పెద్ద పెద్దల కంటే.. రిజర్వేషన్ల విషయంలో బీజేపీని నిలదీసింది మాత్రం రేవంత్ రెడ్డే అనే చెప్పాలి. ఆయన ఇస్తున్న స్పీచ్‌ల్లో బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి. అనే అంశం తప్పక ఉంటుంది. ఆయన చేసే విమర్శలు, ఆరోపణలకు రాష్ట్ర నేతలు ఇచ్చే సమాధానాలు ఏ మాత్రం సరిపోవడం లేదు. ఎందుకంటే ఆయన పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నారు. గతంలో బీజేపీ ఏం చేసిందో పర్ఫెక్ట్‌గా డాక్యుమెం?టస్‌తో చూపిస్తున్నారు. దీంతో బీజేపీ నేతల గొంతుల్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టగా తయారైంది పరిస్థితి. రేవంత్ చేస్తున్న విమర్శలకు ఇప్పుడు ప్రధాని మోడీ ఏకంగా సమాధానాలు చెప్పుకుంటున్నారు. ఎట్ ది సేమ్ టైమ్.. ఏకంగా రేవంత్‌ను టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే బీజేపీ పెద్దల దృష్టి.. రేవంత్‌ను కంట్రోల్ చేయడంపై పెట్టినట్టు కనిపిస్తోంది. రేవంత్ పేరు ఎత్తకుండా ఆయనను విమర్శలు చేస్తున్నారు ప్రధాని. కానీ రేవంత్ టార్గెట్ మాత్రం ప్రస్తుతం క్లియర్‌గా ఉంది. అది తెలంగాణలో 14 ఎంపీ సీట్లు గెలవడం. మరి ఈ టార్గెట్‌ను రీచ్ అవ్వాలంటే ఏం చేయాలి? పార్టీని బలపరచాలి.. ప్రత్యర్థిని దెబ్బతీయాలి. ప్రజల్లో నమ్మకం పెంచుకోవాలి. ఇప్పుడివన్నీ చేస్తోంది కాంగ్రెస్ పార్టీ.. వచ్చిన మూడు నెలల్లో చేసింది చెబుతున్నారు. రాబోయే రోజుల్లో చేసేదేంటో చెబుతున్నారు. ఎట్ ది సేమ్ టైమ్.. ప్రధాన ప్రత్యర్థిగా బీజేపీపై నిప్పులు చెరుగుతున్నారు. ఎన్నికల ప్రచారంలో వన్ మ్యాన్ ఆర్మీగా దూసుకుపోతున్నారు రేవంత్ రెడ్డి.. అటు ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. గాంధీ కుటుంబ పెద్దల తరపున ప్రచారం చేస్తున్నారు. అదే రోజు మళ్లీ రాష్ట్రంలో రోడ్ షోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగసభలు నిర్వహిస్తున్నారు. మొత్తానికి రాష్ట్రాన్ని సుడిగాలిలా చుట్టేస్తూ ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. సీఎంగా సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు రేవంత్ రెడ్డి.. అదే సమయంలో పార్టీ అధ్యక్షుడిగా చేరికలు, పార్టీ బలోపేతం, ప్రచారంపై ఫోకస్ చేస్తున్నారు. మొత్తంగా ఆల్‌రౌండర్‌గా అన్ని తానై ముందుకు దూసుకెళ్తున్నారు రేవంత్.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పనైపోయింది అన్న సీన్ నుంచి.. తెలంగాణ అంటేనే కాంగ్రెస్ పార్టీ అనే రేంజ్‌కు తీసుకొచ్చారు రేవంత్ రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ఎత్తులకు పైఎత్తులు వేసిన రేవంత్ రెడ్డి.. లోక్‌సభ ఎన్నికల టైమ్‌లో మరింత ఉత్సాహంతో దూసుకుపోతున్నారు.

# హాయ్ కాంగ్రెస్ అంటున్న టీపీసీసీ



**హైదరాబాద్:** లాస్ట్ రౌండ్ ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేయాలని టీపీసీసీ అనుబంధ సంఘాలన్నింటికి సూచించింది. ఎన్ఎస్ యూఐ, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్నారై సెల్స్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల విభాగాలతో పాటు అన్ని కుల సంఘాలు, ఫెడరేషన్లు ఎన్నికల క్యాంపెయిన్ పాల్గొనాలని పేర్కొంది. చివరి మూడు రోజుల్లో అన్ని గ్రామాలను చుట్టేయాలని టీపీసీసీ ఆదేశాలిచ్చింది. ఇంటింటికి 'హాయ్ కాంగ్రెస్' పేరిట ఎన్నికల ప్రచారం జరగాలని నొక్కి చెప్పింది. జిల్లా కమిటీలతో సమన్వయమై, ఎక్కడికక్కడ గ్రామాలన్నీ కాంగ్రెస్ మయం చేయాలని అన్ని జిల్లాలకు సూచనలు ఇచ్చారు. వార్ రూమ్ నుంచి యాక్షన్ ప్లాన్ జిల్లా నేతలకు చేరింది. ప్రచారంతో పాటు పోల్ మేనేజ్‌మెంట్, కో ఆర్డినేషన్, నేతల మధ్య విబేధాలు రాకుండా జగ్రత్త పడాలని టీపీసీసీ కోరింది. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలన్నింటి నుంచి జిల్లాకు ఒకరు చొప్పున మానిటరింగ్ చేయాలని స్పష్టం చేసింది. ఇంత కాలం ప్రచారం చేసింది ఒక ఎత్తయితే.. చివరి మూడు రోజుల ప్రచారం సత్ఫలితాలను తీసుకురావడంలో మేలు చేస్తుందని టీపీసీసీ కీలక నేతలు అనుబంధ సంఘాలకు వివరించారు. దీంతో అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ సెగ్మెంట్ లలో ప్రచారానికి రెడీ అయ్యారు. కుల సంఘాలు, యూత్, రైతులతో మీటింగ్‌లు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు కోరనున్నారు. రాష్ట్రంలో 14 సీట్లు పక్కా అని సీఎం నుంచి మంత్రుల వరకు ప్రతి రోజు చెబుతున్నారు. ఇప్పుడు ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు రోజుకో కొత్త స్ట్రాటజీని ఇంప్లిమెంట్ చేయాల్సిన పరిస్థితులు వచ్చాయి. కొన్ని చోట్ల బీజేపీ, బీఆర్ఎస్ గ్రౌండ్ లెవల్ లీడర్లతో ఇంటర్నల్ పాలిటిక్స్‌కు చొరవ చూపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే సాధారణ పబ్లిక్‌ను కన్విన్స్ చేయగలిగితే పార్టీ పెట్టుకున్న టార్గెట్‌ను చేరుకోవచ్చని నేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో చివరి మూడు రోజుల పాటు గాంధీభవన్‌లోని పార్టీ అనుబంధ విభాగాలు, నేతలు, జిల్లా కమిటీ, కో ఆర్డినేషన్ టీమ్‌లన్నీ ప్రచారంలో నిమగ్నం కానున్నాయి. అనుబంధ సంఘాల ప్రణాళికను సంపూర్ణంగా సక్సెస్ చేసేందుకు గాంధీభవన్‌లోని వార్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు ఆదేశాలు అందనున్నాయి

# కేసీఆర్‌పై గుర్రుగా కమ్మ లీడర్లు..



**హైదరాబాద్:** బీఆర్ఎస్ పార్టీ పట్ల కమ్మ సామాజిక వర్గం ఓటర్లు వ్యతిరేకంగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా చంద్రబాబు పట్ల బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానమే అందుకు కారణమని తెలుస్తున్నది. జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే చాన్స్ ఉ ందని ఇటీవల కేసీఆర్ ప్రకటించడాన్ని కమ్మ సామాజిక వర్గం లీడర్లు జీర్ణించుకోలేకపోతున్నట్టు తెలుస్తున్నది. దీంతో లోక్ సభ ఎన్నికల్లో గంపగుత్తగా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేసే చాన్స్ ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. కొంత కాలంగా ఏపీ మాజీ సీఎం చంద్రబాబు విషయంలో బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరును కమ్మ సామాజిక వర్గం లీడర్లు తప్పుపడుతున్నారు. ఈ మధ్య మాజీ సీఎం కేసీఆర్ ఓ టీవీ చానల్ డిస్కషన్‌లో 'ఏపీలో జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది' అని ప్రకటించారు. దీంతో జగన్ గెలుపు కోసం కేసీఆర్ పరోక్షంగా సాయపడుతున్నారనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబుకు వ్యతిరేకంగా పనిచేసిందని గుర్తు చేస్తున్నారుఅసెంబ్లీ ఎన్నికలకు ముందు ఏపీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో ఉన్న బాబు మద్దతుదారులు, కమ్మ సామాజిక వర్గం లీడర్లు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎలాంటి నిరసనలకు అనుమతి ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై అప్పట్లోనే కమ్మ కుల పెద్దలు సమావేశమై బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని నిర్ణయానికి వచ్చినట్టు ప్రచారం జరిగింది. ప్రస్తుత ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ సీటును తమ సామాజిక వర్గానికి ఇవ్వాలని కమ్మ లీడర్లు చివరి వరకు కాంగ్రెస్ అధిష్టానంపై ఒత్తిడి తెచ్చారు. కానీ, స్థానిక రాజకీయ కారణాలతో ఆ సీటును రఘురామరెడ్డికి కేటాయించారు. ఈ నిర్ణయాన్ని కమ్మ లీడర్లు అందరూ తప్పుపట్టారు. దీంతో ఈ ఎన్నికల్లో ఆ సామాజిక వర్గం లీడర్లు కాంగ్రెస్‌కు సహకరిస్తారా..? లేదా..? అనే అనుమానాలు నెలకొన్నాయి. కానీ బీఆర్ఎస్ వ్యవహరిస్తున్న తీరుతో ఆ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు సపోర్ట్ ఇవ్వకుండా, కాంగ్రెస్ అభ్యర్థి వైపు మొగ్గుచూపుతున్నట్టు టాక్ ఉంది.

# దుమ్ము రేపుతున్న లేడీస్ సింగమ్స్



**హైదరాబాద్:** హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల వేళ 8 మంది లేడీ పోలీస్ బాస్‌లు ప్రత్యేకతను చాటుకుంటున్నారు. దేశంలోనే అత్యంత పెద్ద నియోజకవర్గం మల్కాజ్ గిరితో పాటు అత్యంత క్రిటికల్ నియోజకవర్గం హైదరాబాద్ లోకసభ నియోజకవర్గం, చేవెళ్ల, నల్లగొండ, సికింద్రాబాద్ నియోజకవర్గంలోని కీలక జోన్లలో వారు పోలీస్ బాస్‌లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రచార కార్యక్రమాలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి, ఇంకా ఇతర రాష్ట్రాల సీఎంల సభలు, ర్యాలీలలో ఏ చిన్న సంఘటనలు జరగకుండా విధులు నిర్వహిస్తున్న ఈ లేడీ పోలీస్ ఆఫీసర్లు ఇప్పుడు నగర ప్రజల అభినందనలను పొందుతున్నారు. వారి జోన్లలో జరిగే నేరాల నియంత్రణతో పాటు, శాంతి భద్రతల నిర్వహణలో అందరితో సమన్వయం పర్చుకుంటూ విజయవంతంగా ముందుకు సాగుతున్నారు. మరో వైపు ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, అల్లరి మూకాలను కంట్రోల్ చేసే విధంగా చర్యలు తీసుకుంటూ ఓటర్లకు ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తునారు. నిరంతరం అలర్ట్‌గా ఉంటు కింది స్థాయి సిబ్బంది వెంట ఉండి లోపాలు లేకుండా భద్రత ఏర్పాట్లను చేస్తున్నారు. దీంతో ఇప్పుడు ఈ లేడీ పోలీస్ సింగాలు నగర ప్రజలకు ఆదర్శంగా మారారు. మా పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి.. చట్ట పరిధిలో పని చేయాలి.. రూల్స్ అతిక్రమిస్తే నో కాంప్రమైజ్ అంటున్నారు. నిబంధనల ప్రకారం పని చేయడమే మాకు శక్తి, మా బలం అంటున్నారు లేడీ పోలీస్ బాస్‌లు. ఈ లేడీ బాస్‌లు ఎవరంటే.. నార్త్ జోన్ డీసీపీ –రోహిణి ప్రియదర్శిని, మల్కాజిగిరి జోన్ డీసీపీ –పద్మజ , సౌత్ – ఈస్ట్ జోన్ డీసీపీ – జానకి, మేడ్చల్ డీసీపీ– నితిక పంత్, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ – రష్మి పెరుమాల్, సౌత్ జోన్ డీసీపీ –స్నేహ మెహరా, సైబరాబాద్ ఎస్బీ డీసీపీ సాయి శ్రీ, మహేశ్వరం డీసీపీ – సునీతారెడ్డి, హైదరాబాద్‌లో ఇంత మంది మహిళ పోలీస్ అధికారులు వారి జోన్లలోని శాంతి భద్రతలతో పాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే ఛాలెంజ్‌ను స్వీకరించి పనిచేస్తుండడం ఇప్పుడు డిపార్ట్మెంట్‌లో ఓ స్పెషల్ టాక్‌గా నిలుస్తోంది.

# గులాబీ ఓటు బ్యాంకు ఎటూ

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలకు ఎక్కువ సీట్లు సాధిస్తామన్న ధీమాతో పాటు అంచనాకు తగినట్టు వస్తాయో రావోననే గుబులు కూడా ఉన్నది. మిషన్–15 టార్గెట్ తరహాలోనే కనీసంగా 14 గెలుస్తామని కాంగ్రెస్ నమ్మకంతో ఉన్నది. డబుల్ డిజిట్ ఖాయమని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తున్నది. గతంకంటే ఒక సీటు ఎక్కువే వస్తుందని బీఆర్ఎస్ ఓపెన్‌గానే చెప్తున్నది. మూడు పార్టీలకూ వాటి లెక్కలు ఎలా ఉన్నా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలహీనపడటంతో ఈసారి దాని ఓటుబ్యాంకు ఎటు వైపు? అనే చర్చ రాజకీయ నాయకుల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ వ్యక్తమవుతున్నది. అది కాంగ్రెస్‌వైపు మళ్లుతుందా? లేదా బీజేపీకి అనుకూలంగా ఉంటుందా? పోలింగ్ రోజున ఓటింగ్ ఏ స్థాయిలో ఉ ంటుంది? స్వతహాగా తాను గెలవలేకపోయినా ఏ పార్టీని గెలిపిస్తుంది..? ఇవీ ఇప్పుడు ముమ్మరంగా జరుగుతున్న చర్చలు. కేంద్రంలో అధికారంలోకి వస్తామంటూ కాంగ్రెస్, బీజేపీలు బహిరంగంగానే చెప్పుకుంటున్నాయి. బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోవడమే కాకుండా కేంద్రంలో పవర్‌లోకి వచ్చే అవకాశం లేకపోవడంతో ఆ పార్టీకి ఓటు వేయడంపై ఓటర్లలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. సంస్థాగతంగా ప్రతి గ్రామంలో యూనిట్లు ఉన్నాయని ఆ పార్టీ చెప్పుకున్నా 'అసెంబ్లీ' ఓటమితో నీరసపడ్డ పార్టీ కేడర్.. మరింత డీలా పడిపోయింది. ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరిపోగా మరికొద్దిమంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నట్టు వస్తున్న వార్తలు కేడర్‌ను గందరగోళంలోకి నెట్టింది. ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు కాంగ్రెస్, బీజేపీలలో చేరిపోయారు. పార్టీ సెక్రటరీ జనరల్ కే.కేశవరావు సైతం కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్టు చెప్పేశారు. జీహెచ్ఎంసీ మేయర్‌గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి (కేకే కుమార్తె) ఇప్పటికే చేరిపోయారు. దాదాపు పదేండ్లుగా బీఆర్ఎస్‌కు మద్దతు పలికిన వివిధ సెక్షన్ల ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపారు. లోక్‌సభ ఎన్నికల్లో అది మరింత తీవ్రమై ఊహించని తీరులో ఫలితాలు వస్తాయనేది ఆ పార్టీ నేతల ధీమా. బీఆర్ఎస్ కేడర్ గ్రామస్థాయిలో ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరడంతో అది ఓట్ల రూపంలో రిఫ్లెక్ట్ అవుతుందని భావిస్తున్నారు. పార్టీలో లాంఛనంగా చేరకపోయినా చాలా మంది గులాబీ ఎమ్మెల్యేలు గ్రౌండ్‌లో కాంగ్రెస్‌కు పరోక్షంగా మద్దతు పలుకుతారనే చర్చలు సరేసరి. చాలా పార్లమెంటు సెగ్మెంట్లలో ప్రధాన పోటీ కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ తరహాలో ఉన్నా కొన్నిచోట్ల ముక్కోణపు పోటీ కూడా ఉన్నది. ఇలాంటి చోట్ల బీఆర్ఎస్ ఓట్లు ఏ పార్టీవైపు మళ్లుతాయన్నది ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందనే అభిప్రాయం ఆ పార్టీ కేడర్‌లో ఆశించిన స్థాయిలో లేకపోయినా కేసీఆర్, కేటీఆర్ మాత్రం గతంలో గెలిచిన తొమ్మిది స్థానాలకంటే ఒకటి ఎక్కువే వస్తుందని అంటున్నారు. బీఆర్ఎస్ ప్రస్థానం రాష్ట్రంలో కనుమరుగైపోయినట్టేనని, లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీ భూస్థాపితం అయిపోతుందంటూ బీజేపీ నేతలు ఓపెన్‌గానే చెప్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి పడాల్సిన ఓట్లన్నీ కేంద్రంలో మళ్లీ మోడీ పవర్‌లోకి వస్తున్నారనే అంచనాతో తమకే పడతాయని కమలనాథులు నమ్ముతున్నారు. అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ నేతల అంచనాలు పరస్పరం భిన్నంగా ఉన్నా ఆ పార్టీ(బీఆర్ఎస్) ఓటు బ్యాంకులో చీలిక తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ ఓటు బ్యాంకు ఏ పార్టీకి మేలు చేస్తుందన్నదే ఇప్పుడు కీలకంగా జరుగుతున్న చర్చ. ఎలక్షన్స్ తర్వాత పార్టీ నిర్మాణం దెబ్బతిన్నదని, ఇది లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే నిర్ధారణకు ఆ పార్టీ నేతలు వచ్చారు. నివారణ చర్యలపై పార్టీ దృష్టిపెట్టింది. ఎన్నికల్లో సొంతంగా గెలవలేకపోయినా ఇతర పార్టీల గెలుపోటములపై ప్రభావం చూపుతుందన్న మాట కూడా ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో క్రాస్ ఓటింగ్ ఏ మేరకు జరుగుతుంది? అది ఎలాంటి చేటు తెస్తుంది.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పై చెప్పులతో దాడి చేసిన మహిళలు

**హైదరాబాద్:** ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ , ఆయన ప్రధాన అనుచరుడు విజయ్ సింహ పై బోరబండలో కొందరు మహిళలు చెప్పులు వర్షం కురిపించారు. విషయం ఏంటంటే...బోరబండ సైట్ 3 హైటెక్ హోటల్ ముందు స్థానిక కార్పొరేటర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాడు. అదే సమయంలో అటువైపు నుండి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ర్యాలీగా అటువైపు వస్తుండగా ఇరు పార్టీలు మధ్యన ఘర్షణ వాతావరణం నెలకొంది.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com